# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 01-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:132 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## 'వార్2' నుంచి రొమాంటిక్ సాంగ్

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం వార్ 2. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో కియారా అద్వానీ కథానాయికగా నటిస్తున్నారు. స్పై యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం ఆగష్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే.

## అమెరికాలో కూలిన యుద్ధ విమానం

అమెరికాలోని కాలిఫోర్నియాలో యుద్ధ విమానం కూలిపోయింది. పైలట్ శిక్షణ తీసుకుంటుండగా దురదృష్టవశాత్తూ ఎఫ్ 35 యుద్ధ విమానం కూలిపోయిందని అమెరికా నేవీ ప్రకటించింది. అమెరికా కాలమానం ప్రకారం.. ఈ రోజు ఉదయం 6:30 గంటల ప్రాంతంలో కాలిఫోర్నియాలోని ఫ్రెస్నో సిటీకి 64 కిలోమీటర్ల దూరంలో విమానం కూలిపోయిందని తెలిపింది.



## విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం
# సంస్కరణలు చేపట్టాలి

- విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- మరో డిస్కం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలన్న సీఎం రేవంత్ రెడ్డి
- రుణాలపై పది శాతం వరకు వడ్డీలు చెల్లిస్తూ డిస్కంలు డీలా పడ్డాయన్న సీఎం
- రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి, ప్రభుత్వ విద్యా సంస్థలకు, గృహ జ్యోతి పథకానికి ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలి
- కొత్త డిస్కం ఏర్పాటు వల్ల ఇప్పుడున్న పంపిణీ సంస్థల పనితీరు మెరుగుపడి, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై31,(నిజం చెపుతాం) రాష్ట్రంలో మరో విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ ఉండగా, మరో డిస్కం ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి, ప్రభుత్వ విద్యా సంస్థలకు, గృహ జ్యోతి పథకానికి ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో నిన్న విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం సంస్కరణలు చేపట్టాలన్నారు. కొత్త డిస్కం ఏర్పాటు వల్ల ఇప్పుడున్న పంపిణీ సంస్థల పనితీరు మెరుగుపడి, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు.డిస్కంల పునర్ వ్యవస్థీకరణతో పాటు విద్యుత్ సంస్థలపై ఇప్పుడున్న రుణభారం తగ్గించాలన్నారు. రుణాలపై పది శాతం వరకు వడ్డీలు చెల్లిస్తూ డిస్కంలు డీలా పడ్డాయన్నారు. తక్కువ వడ్డీలు ఉండేలా రుణాలను రీస్ట్రక్చర్ చేసుకునేలా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం సూచించారు.

## ఏపీలో గూగుల్ భారీ
# డేటా సెంటర్

- 6 బిలియన్ డాలర్ల పెట్టుబడితో విశాఖ కేంద్రంగా డేటా సెంటర్
- గూగుల్ భారతదేశంలో ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టడం ఇదే మొదటిసారి!
- అంతేకాదు... ఆసియాలోనే ఇదే ఫస్ట్ టైమ్!



గూగుల్ సంస్థ ఏపీలో భారీ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు తెలుస్తోంది. 6 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.50,000 కోట్లు) పెట్టుబడితో విశాఖ కేంద్రంగా 1 గిగా బైట్ సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నారు. గూగుల్ భారతదేశంలో ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టడం ఇదే మొదటిసారి. అంతేకాదు, ఆసియాలోనే ఇంత పెద్ద డేటా సెంటర్‌ను ఇంత ఎక్కువ ఖర్చుతో నిర్మించడం ఇదే తొలిసారి.

## ఆస్ట్రేలియా తొలి రాకెట్
# ప్రయోగం విఫలం

- ఎగరలేక కూలిపోయిన రాకెట్...
- గిల్మోర్ స్పేస్ టెక్నాలజీస్ సంస్థ అభివృద్ధి చేసిన 'ఎరిస్' రాకెట్
- నిన్న ఉదయం ప్రయోగం.. కొన్ని సెకన్లలోనే కుప్పకూలిన వైనం



02

## హైదరాబాదులో సంచరిస్తున్న
# చిరుత చిక్కింది


- గత 12 రోజులుగా హైదరాబాదు శివారు ప్రాంతాల్లో చిరుత కలకలం
- 8 ట్రాప్ కెమెరాలు, 4 బోనులు ఏర్పాటు చేసిన అధికారులు
- మొయినాబాద్ ఎకో ట్రెక్ పార్కులో ఏర్పాటు చేసిన బోనులో చిక్కిన వైనం



02

## 127 ఏళ్ల సుదీర్ఘ
# నిరీక్షణకు తెర

- బ్రిటీష్ పాలనలో దేశం నుంచి తరలిపోయిన బుద్ధుడి పవిత్ర అవశేషాలు
- అవి తిరిగి మాతృభూమికి చేరుకున్నట్లు మోదీ ప్రకటన
- 1898లో ఉత్తరప్రదేశ్‌లోని పిపర్‌వాహాలో తవ్వకాల్లో బయటపడిన గౌతముడి అవశేషాలు



02

## సుప్రీంకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని
# కాపాడింది


- 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికకు మూడు నెలల సమయం ఉంది... సిద్ధంకండి
- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్
- పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదన్న కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



02

## గుజరాత్‌లో స్వల్ప
# భూకంపం

- రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.3గా నమోదు
- కచ్ జిల్లాలోని బేలాకు నైరుతి దిశలో 16 కి.మీ. దూరంలో భూకంప కేంద్రం
- ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదన్న అధికారులు



02

## ఒలింపిక్స్ 2028.. పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు
# ఎదురుదెబ్బ..


- 128 ఏళ్ల తర్వాత లాస్ ఏంజెలిస్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్ రీఎంట్రీ
- టీ 20 ఫార్మాట్‌లో ఆడనున్న ఆరు జట్లు
- రీజియన్ల వారీగా టాప్ ర్యాంక్ జట్లను ఎంపిక చేయనున్న ఐసీసీ
- దీంతో ర్యాంకుల్లో వెనుకబడి ఉన్న పాక్‌కు చోటు కష్టమన్న ఓ నివేదిక



128 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత లాస్ ఏంజెలిస్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్ రీఎంట్రీ ఇవ్వనున్న విషయం తెలిసిందే. టీ 20 ఫార్మాట్‌లో ఆరు జట్లు ఆడనున్నాయి. ఇందులో పాల్గొనే జట్లను రీజియన్ల వారీగా టాప్ ర్యాంక్ జట్లను ఐసీసీ ఎంపిక చేయనుందని సమాచారం. దీని ప్రకారం ఆసియా నుంచి భారత్, ఓషియానియా నుంచి ఆస్ట్రేలియా, ఆఫ్రికా నుంచి దక్షిణాఫ్రికా, యూరప్ నుంచి ఇంగ్లండ్, ఆతిథ్య దేశంగా అమెరికా క్వాలిఫై అయ్యే అవకాశముంది.

## ప్రభుత్వం చేతికి కాళేశ్వరం కమిషన్
# రిపోర్టు

- 15 నెలల పాటు 115 మందిని విచారించి తుది నివేదిక సిద్ధం చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్
- నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసిన జస్టిస్ పీసీ ఘోష్
- సీల్డ్ కవర్ లో నివేదిక అందజేత



కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ తాజాగా తన నివేదికను సమర్పించింది. ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం 2024 మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణంపై విచారణ జరిపింది.మొత్తం 115 మందిని విచారించి సాక్ష్యాలను నమోదు చేసింది. విచారణకు సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి తాజాగా ప్రభుత్వానికి అందజేసింది. ఈ మేరకు నివేదికను సీల్డ్ కవర్ లో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసినట్లు అధికార వర్గాల సమాచారం.

## కోర్టు తీర్పు అసంతృప్తి
# కలిగించింది

- నిందితులంతా నిర్దోషులే అయితే.. ఆ ఆరుగురిని ఎవరు చంపినట్టు?..
- ఈ తీర్పుపై ఫడ్నవీస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తుందా అని ప్రశ్న
- మాలేగావ్ పేలుళ్ల కేసు తీర్పుపై అసదుద్దీన్ రియాక్షన్



మాలేగావ్ పేలుళ్ల కేసులో నిందితులంతా నిర్దోషులేనని కోర్టు తీర్పు వెలువరించడంపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. నిందితులు అందరూ నిర్దోషులే అయితే 'ఆ ఆరుగురిని ఎవరు చంపినట్టు?' అని ప్రశ్నించారు. ఆధారాలు లేవంటూ నిందితులకు క్లీన్ చిట్ ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# 127 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర..

భారత సాంస్కృతిక చరిత్రలో చిరస్మరణీయ ఘట్టం ఆవిష్కృతమైంది. బ్రిటిష్ పాలనలో దేశం నుంచి తరలిపోయిన గౌతమ బుద్ధుడి పవిత్ర అవశేషాలు సుమారు 127 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి మాతృభూమికి చేరుకున్నాయి. ఈ శుభవార్తను స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం 'ఎక్స్' వేదికగా దేశ ప్రజలతో పంచుకున్నారు. ఇది భారతదేశపు సాంస్కృతిక వైభవానికి, ఆధ్యాత్మిక ప్రకాశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ చారిత్రక సంఘటన భారతదేశానికి, మన సాంస్కృతిక వైభవానికి గర్వకారణం. బుద్ధుడి పవిత్ర అవశేషాలు మన దేశంతో ఆయనకున్న గాఢమైన అనుబంధాన్ని, ఆయన ఉన్నత బోధనలను ప్రతిబింబిస్తాయి" అని ప్రధాని మోదీ తెలిపారు. 1898లో ఉత్తరప్రదేశ్‌లోని పిపర్‌వాహాలో (భారత్-నేపాల్ సరిహద్దు సమీపం) జరిగిన పురాతన బౌద్ధ స్తూపం తవ్వకాల్లో ఈ అమూల్యమైన అవశేషాలు వెలుగులోకి వచ్చాయి. గౌతమ బుద్ధుడి అస్థి అవశేషాలతో పాటు విలువైన పేటికలు, బంగారు ఆభరణాలు, రత్నాలు కూడా ఈ తవ్వకాల్లో లభ్యమయ్యాయి. అయితే, బ్రిటిష్ పాలనలో ఈ అపరూప సంపద దేశం నుంచి తరలిపోయింది. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఒక అంతర్జాతీయ వేలంలో ఈ అవశేషాలు మళ్లీ కనిపించగా, వాటిని స్వదేశానికి తిరిగి తీసుకురావడానికి భారత ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసిందని ప్రధాని మోదీ వెల్లడించారు. "ఈ అవశేషాల తిరిగి రాక భారతదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక గొప్పతనాన్ని పునరుద్ఘాటిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

# ఆస్ట్రేలియా తొలి రాకెట్ ప్రయోగం విఫలం

ఆస్ట్రేలియా అంతరిక్ష రంగంలో ఒక మైలురాయిగా భావించిన తొలి దేశీయ రాకెట్ ప్రయోగం విఫలమైంది. గిల్మోర్ స్పేస్ టెక్నాలజీస్ సంస్థ అభివృద్ధి చేసిన 'ఎరిస్' రాకెట్ ను బుధవారం ఉదయం ఉత్తర క్వీన్స్‌ల్యాండ్‌లోని బోవెన్ పట్టణం సమీపంలోని స్పేస్‌పోర్ట్ నుంచి ప్రయోగించారు. కానీ ఇది కొన్ని సెకన్ల వ్యవధిలోనే నేలకూలింది. చిన్న ఉపగ్రహాలను కక్ష్యలోకి మోసుకెళ్లడానికి ఉద్దేశించిన ఈ 23 మీటర్ల రాకెట్, లాంచింగ్ టవర్ కంటే కొద్ది ఎత్తుకు మాత్రం చేరగలిగింది. ఆ తర్వాత గాల్లోకి ఎగిరేందుకు విశ్వప్రయత్నాలు చేసి విఫలమైంది. తొలిసారిగా ఆస్ట్రేలియా తయారుచేసి, ఆస్ట్రేలియా గడ్డపై నుంచి తొలిసారి ప్రయోగించిన ఆర్బిటల్ లాంచ్ వెహికల్ ఇదే కావడం గమనార్హం. ఈ విఫల ప్రయోగానికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి.

# హైదరాబాదులో సంచరిస్తున్న చిరుత ఎట్టకేలకు చిక్కింది

గత 12 రోజులుగా హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని ప్రజలను భయాందోళనకు గురిచేసిన చిరుతపులి ఎట్టకేలకు బోనులో చిక్కింది. మంచిరేవులలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కినట్లు అధికారులు ప్రకటించారు. గత రెండు వారాలుగా నగర శివారులో చిరుత సంచారం స్థానికులను కలవరపెట్టింది. మృగవని పార్కు గ్రేహౌండ్స్ పరిధిలో ఈ చిరుత సంచారం తీవ్ర కలకలం రేపింది. చిరుతను బంధించేందుకు అటవీ అధికారులు 8 ట్రాప్ కెమెరాలు, 4 బోనులు ఏర్పాటు చేసినప్పటికీ, అది అధికారులను ముప్పుతిప్పలు పెట్టింది. ఎట్టకేలకు గత అర్ధరాత్రి దాటాక మొయినాబాద్ ఎకో పార్కులో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కింది. చిరుతను త్వరలో నల్లమల అటవీ ప్రాంతంలో వదిలిపెట్టనున్నట్లు అధికారులు తెలిపారు

# తన తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడింది

పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని ఆయన అన్నారు. పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మూడు నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందని ఆయన పేర్కొన్నారు. సీజేఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు తీర్పు నిరూపించిందని కేటీఆర్ అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని చెప్పిన రాహుల్ గాంధీ, సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తారని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తాను చెప్పే మాటలకి, నీతినియమాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. దమ్ముంటే, నిజాయతీ ఉంటే అనర్హత వేటు విషయంలో 'పాంచ్ న్యాయ్' పేరుతో చెప్పిన నీతులను ఆచరణలో చూపించాలని రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ స్పీకర్ అధికారాలను అడ్డం పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని ఇకపై అవహేళన చేయబోరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారిన పది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారిక కార్యక్రమాల్లో ప్రతిరోజు పాల్గొంటున్న ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేస్తూ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరఫున సుప్రీంకోర్టులో వాదించిన న్యాయ బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికైన పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా, కష్టకాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షలాది మంది కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతిమంగా సత్యం, ధర్మం గెలిచాయని ఆయన పేర్కొన్నారు.

# గుజరాత్‌లో స్వల్ప భూకంపం

గుజరాత్‌లోని కచ్ జిల్లాలో గురువారం ఉదయం స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.3గా నమోదైనట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్మోలాజికల్ రీసెర్చ్ (ఐఎస్ఆర్) వెల్లడించింది. భూకంపం ఉదయం 9.52 గంటల ప్రాంతంలో సంభవించిందని తెలిపింది. కచ్ జిల్లాలోని బేలాకు నైరుతి దిశలో 16 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం కేంద్రీకృతమైనట్లు ఐఎస్ఆర్ పేర్కొంది. ఈ స్వల్ప భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని జిల్లా విపత్తు నిర్వహణ అధికారి వెల్లడించారు. కచ్ జిల్లా భూకంపానికి వెరీ హై రిస్క్ జోన్ అని పేర్కొన్నారు. తక్కువ ప్రకంపనలతో ఇక్కడ తరుచూ భూకంపాలు సంభవిస్తాయన్నారు. కాగా, 2001లో సంభవించిన భూకంపం వల్ల కచ్‌లో 13,800 మందికి పైగా చనిపోయిన విషయం తెలిసిందే. అలాగే 1.67 లక్షల మంది గాయపడ్డారు.

# ప్రజాపాలనలో సంక్షేమ పథకాలను గడపగడప తిరిగి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

మిర్యాలగూడ జులై 31 (నిజం చెప్తాం) మిర్యాలగూడ పట్టణంలో తాళ్లగడ్డ మూడో వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజలకు గడప గడప తిరిగి 18 నెలల్లో 18 పథకాలు 18 రోజులు కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేపట్టినటువంటి కార్యక్రమాన్ని మూడో వార్డులో కాంగ్రెస్ కార్యకర్తలు కొనసాగించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బంటు లక్ష్మీనారాయణ అంబాలెన్స్ కలీం ఖాన్ ఎండి గఫూర్ బంటు శ్రీనివాస్ అన్న పూరి నాగరాజు శ్రీనివాసు షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు



# పట్టణంలో వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచుతాం

**- మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి.**



నేరేడుచర్ల, జులై 31(నిజం చెపుతాం న్యూస్):100 రోజుల ప్రణాళిక కార్యక్రమం 60వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 31.07.2025 గురువారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 14,15వ వార్డులలో తడి చెత్త మరియు పొడి చెత్త మీద అవగాహన మరియు ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ %c% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సిందిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. 14,15వ వార్డులలో రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించటం జరిగినది. . 14,15వ వార్డులలో నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 07వ వార్డు నందు మొక్కలు నాటడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజరయ్యారు.

# రోడ్ల మంత్రి గారు జర మా గ్రామాన్ని పట్టించుకోండి సారూ..?

**- మా పస్తాల గ్రామానికి న్యాయం చేయండి సారు అంటూ ఫ్లెక్సీ వెలిసిన దృశ్యం**
**- ప్రజలు, వాహనదారులు, స్కూల్ విద్యార్థుల ఆవేదన**
**- అధికారులు,ప్రజా ప్రతినిధులు, స్పందించాలంటూ పస్తాల ప్రజల డిమాండ్**



నాగారం జులై 31.నిజం చెపుతాం నాగారం మండలం లోని పస్తాల గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా తయారైందని,ఎన్నో ఏళ్లుగా మరమతులు చేపట్టకపోవడంతో కష్టంగా మారిందని, చినుకు పడితే సముద్రాన్ని తలపించేలా అధ్వాన్నంగా తయారైందని,దీంతో వాహనదారులు, ప్రజలు,స్కూల్ విద్యార్థులు,తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,రోడ్డు గుంతలు గుంతలుగా మారిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని పస్తాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. దీంతో రోడ్డు ఎత్తుపల్లాలుగా మారి రోడ్డులో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతున్నాయని చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు, స్పందించి మా గ్రామానికి రోడ్డు వేయాలని,ప్రజలు, వాహనదారులు, స్కూల్ విద్యార్థులు, కోరుతున్నారు

# మాకు ఏది దారి...





**- నిత్యం వందలాది మన ఇసుక-మన వాహనం ట్రాక్టర్లు**
**- రోడ్డంతా గుంటలు**
**- నడపడమే కష్టం**
**- ఆటోలు, స్కూలు బస్సులకు,తిప్పలు**
**- అధ్వానంగా మారిన పేరబోయిన గూడెం నాగారం రోడ్డు**
**- పట్టించుకోని అధికారులు**
**- ఎన్ని విన్నపాలు చేసిన కనికరించని అధికారులు,నాయకులు...**

నాగారం జులై 31.నిజం చెపుతాంపేర బోయిన గూడెం నుండి నాగారం వరకు ఉన్న బీటీ రోడ్డుపై నడవడమే కష్టంగా మారింది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ఆటోలు, స్కూలు బస్సులు,వెళ్లడానికి చాలా ఇబ్బందిగా మారింది. నరసింహుల గూడెం, దుబ్బ తండా, మాణిక్య తండా, సర్వనాయక్ తండా, కంచు గట్ల గూడెం,తుంగగూడెం, పేరబోయిన గూడెం, ఆవాస గ్రామాలు చిన్నచిన్న పల్లెలు 500 జనాభా చొప్పున మొత్తం కలిపి 3500 జనాభా కలిగి ఉన్నది. ఈ ఆవాస ప్రజలకు మార్కెట్ కి వెళ్లాలన్న సరుకులు తెచ్చుకోవాలన్న ధాన్యం అమ్ముకోవాలని అన్న స్కూలు పిల్లలు బడికి వెళ్లాలన్న ఉన్న ఏకైక రహదారి మార్గం నాగారం నుండీ పేర బోయిన గూడెం రోడ్డు ఇసుక లారీల వలన ఇసుక ట్రాక్టర్ వలన పూర్తిగా ద్వసం అయినది. ప్రతిరోజు ఆడవాళ్లు,గ్రామ ప్రజలు, రోడ్డు వెంట ప్రయాణించే బంధువులు స్నేహితులు, చుట్టాలు, గ్రామస్తులు, శాపనార్థాలు పెడుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్పందించాలని, గ్రామస్తులు కోరుతున్నారు

# అంజలి స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ





**- ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, జులై 31(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల లో బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న శ్రీఅంజలిఇంగ్లీష్మీడియంస్కూల్విద్యార్థులు,బోనాల పండుగ సందర్భంగా వివిధ వేషాధారణలతో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు.శ్రావణమాస బోనాల పండుగను గురువారం నేరేడుచర్ల లోని శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినిలు బోనం ఎత్తుకొని గ్రామ పురవీధుల్లో డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. పాఠశాలలో అమ్మవారికి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలు నిర్వహించి అలరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి ఉపాధ్యాయులు షేక్ యాకూబ్ జానకి రాములు నాగ ప్రసాద్ వీరాంజనేయులు ఆదినారాయణ జనార్దన్ నాగరాజు రవీందర్ రెడ్డి నగేష్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బనకచర్ల ప్రాజెక్టు పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పై నింద వేయటం బావ్యం కాదు

**- టిడిపి మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య.**



నేరేడుచర్ల, జులై 31( నిజం చెపుతాం న్యూస్ ):టీడీపీ మండల నాయకుడు ఇంజమూరి వెంకటయ్య సమావేశంలో గురువారం మాట్లాడుతూబనకచర్ల ప్రాజెక్టు నిర్మించడం పట్ల ఏ ప్రాంతానికి నష్టం లేదని తెలిసి కూడా బిఆర్ఎస్పార్టీ అధినాయకులు రాద్ధాంతం చేయడం సరైన ఆలోచన కాదని వృధానీరు సముద్రంలోకి పోయే వాటిని వాడుటకు చేసే ప్రాజెక్టు బనకచర్ల ప్రాజెక్టుఅనితెలుగుదేశంపార్టీఅధినేతనారాచంద్రబాబునాయుడు తెలంగాణాని అభివృద్ధి చేసిన వారిలో ప్రధానమైన వారని ఇంకా అభివృద్ధిచేసేవిషయంలోచంద్రబాబు ముందుంటారని ఐకనైనా ప్రజలను తప్పుదోవ పట్టించ కుండా రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన పతిపక్ష పార్టీగా సహకరించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నేరేడుచర్ల టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లకు విజ్ఞప్తి చేశారు. టీడీపీ పార్టీ మీకు మీ కుటుంబాలకు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా వివిధంగా తోడ్పాటు నందించిందో మీరు మరచిపోయినా తెలంగాణా ప్రజానీకానికి తెలుసుననీ గతంలో ప్రాంతీయ బేధం ద్వారా ఈ రాష్ట్రంలో అంతకన్నా మీరే ఊహించని లబ్ది పొందారని అది అంతటితో సరిపోవునని మరలా నీటి రాజకీయంతో టీడీపీ ని చంద్రబాబు ని బదనాం చేయాలనే ఆలోచన ఉపసంహరించు కుంటే మా పార్టీ వారి కంటే తెలంగాణ ప్రజలు ఘనమైన అభినందనలు తెలుపుతారని వారు గుర్తు చేశారు. అన్నిసార్లూ ప్రాంతీయ బేధం ద్వారా అధికారం అనుభవించాలనే ఆలోచన సరైంది కాదనీ దానిని ప్రజలే ముందు తిరస్కరిస్తారని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టు వివాదం కేంద్ర పరిధిలో ఉన్నదనీ కేంద్రం తీసుకునే నిర్ణ యానికి ఇరు రాష్ట్రాలు కట్టుబడి ఉంటాయనీ ఇకనైన టిఆర్ఎస్ నాయకత్వం తెలుగుదేశం పార్టీ పట్ల చంద్రబాబు నాయుడు పట్ల తప్పుడు ప్రచారం మానుకోవాలని ఇంజమూరి వెంకటయ్య కోరారు.

# దిర్శించర్ల ఊర చెరువును సందర్శించిన ప్రభుత్వ అధికారులు

**- తాసిల్దార్ సైదులు, నీటిపారుదుల శాఖ డి. ఇ అమరేందర్ రెడ్డి.**

నేరేడుచర్ల, జులై 31(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో గురువారంఊర చెరువునుసందర్శించిన తాసిల్దార్ సైదులు గౌడ్, ఇరిగేషన్ డి. ఈ. అమరేందర్ రెడ్డి, చెరువును సందర్శించి సర్వేనెంబర్ 52 లో చెరువు భూమిని ఆక్రమించి పంటలు వేసుకున్న రైతులకు హెచ్చరిక చేయడం జరిగింది చెరువు భూమిని ఆక్రమిస్తే చట్టపైనమైన చర్యలు తీసుకుంటామని డి.ఈ అమరేందర్ రెడ్డి తెలిపారు. 52 సర్వే నెంబర్లు లో భూమిని ఆక్రమించి పంటలు వేసుకున్న పొలాలకు చెరువుకి హద్దులతో జెసిబి సాయంతో ఆ భూమిలో ట్రంచ్ కొట్టడం జరిగింది



ఈ కార్యక్రమంలో ఏఈలు శ్రీనివాస్,నవీన్ వర్క్ ఇన్స్పెక్టర్ రాము, ఎన్ఎస్పీ లస్కర్ ఉప్పాడ మోహన్ రెడ్డి చెరువు సంఘం సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా యొక్క వినియోగం మరియు ప్రయోజనాలపై ప్రదర్శన కార్యక్రమం

నాగారం జులై 31.నిజం చెపుతాంనాగారం మండలం వర్ధమాన్‌కోట గ్రామంలో రైతు జె నరేష్ పత్తి పొలంలో నానో యూరియా యొక్క వినియోగం మరియు ప్రయోజనాలపై ప్రదర్శన కార్యక్రమం గురువారం.నిర్వహించబడింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుటూ ప్రధాన ప్రయోజనాలుతక్కువ ఖర్చు,ఎక్కువదిగుబడిఒక చిన్న బాటిల్ (500 మిల్లీ) = 45 కిలోల యూరియా బస్తా కి సమానం.నాణ్యమైన పంటలు.. దిగుబడి 10–15% వరకు పెరుగుతుందసులభంగా వాడే స్ప్రే రూపం 2-4 మిల్లీ నానో యూరియా ని 1 లీటర్ నీటిలో కలిపి మొక్కలపై స్ప్రే చేయాలి.పర్యావరణ హితమైన ఎరువుమట్టి నాణ్యతను కాపాడుతుంది, నీటి కాలుష్యం తగ్గుతుంది వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు తుంగతుర్తి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏ డి ఏ , కృష్ణ కాంత్ మండల వ్యవసాయ అధికారి, పాల్గొనగా ఐ ఎఫ్ ఎఫ్ సి ఓ మార్కెటింగ్ ఆఫీసర్ శరత్ కుమార్




సమన్వయంతో సహకారం అందించారు.ఈ సందర్భంగా రైతులకు నానో యూరియా యొక్క ప్రయోజనాలు, దాని వాడక విధానం, మరియు పంటలపై చూపే ప్రభావం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని అవగాహన పొందారు

# వరద ప్రవాహానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సీఐ చరమందరాజు**

హుజూర్ నగర్ జులై 31 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఉన్న కృష్ణా పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక నాగార్జునసాగర్ నీటిపారుదల ప్రాజెక్టు డ్యాం గేట్లు ఎత్తడంతో నీటి ప్రవాహ వరద అతివేగంతో దిగువ ప్రాంతానికి రావడం జరుగుతుంది సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలో పాలకీడు మండలం, మఠంపల్లి మండలం, మరియు చింతలపాలెం మండలంలో ఉన్న కృష్ణ నది



ఆనుకొని ఉన్న గ్రామాలు వెంటనే అప్రమత్తమై సురక్షిత ప్రాంతంలో ఉండాలి... పశువులు మేపటం కోసం, వ్యవసాయ మోటార్లు కోసం, చేపల వేట కోసం మరియు నీటి మీద ఎలాంటి రవాణా చేయడానికి కృష్ణా నది దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నించవద్దు అధికారుల సహకారం సూచనల మేరకు ఎప్పటికప్పుడు స్పందించాలి. ఈ మేరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే పోలీసు అత్యవసర సేవా విభాగం 100 డైల్ ను వినియోగించుకోవాలి అని హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు తెలియజేశారు

# తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకం అమలులో జాప్యం

**- ఎదురుచూస్తున్న యువతకు నిరాశ**

కేశంపేట జూలై 31 (నిజం చెపుతాం)కేశంపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బీజేవైఎం జిల్లా ఆధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజి మీడియాతో మాట్లాడుతూ వచ్చిన 16 లక్షల దరఖాస్తుల్లో 6.6 లక్షల దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. ఇది నిరుద్యోగ యువతలో మరింత నిరాశను పెంచింది. జూన్ 2న జరగాల్సిన మంజూరు పత్రాల పంపిణీ వాయిదా పడింది. జూన్ 2 తేదీ గడిచిపోయి 2 నెలలు గడుస్తుండగా తక్కువ సిబిల్ స్కోరు, అనర్హతలు, బ్యాంకు లావాదేవీల సమస్యలు తిరస్కరణలకు కారణాలు. అర్హులైన వారికి త్వరగా సహాయం అందేలా.. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యువత కోరుతుంది అని శివాజీ తెలిపారు పథకం అమలులో స్పష్టత, పారదర్శకత ఆవశ్యకం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతో ఆశతో చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో ఊహించని జాప్యం,వలన యువతకు ఆర్థిక నష్టం



వాటిల్లుతోందన్నరు వెంటనే సహాయం అందించి.. వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలన్న లక్ష్యంతో మొదలుపెట్టిన ఈ పథకం కింద తక్షణమే లబ్ధిదారులను ఎంపిక చేసి నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు ఇలాగే రాజీవ్ యువవికాసం పథకం ఆలస్యం చేస్తే లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు

# జనచైతన్య ట్రస్ట్ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

హుజూర్ నగర్ జులై 31 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలోని సింధు హస్పటల్ లోనేరేడుచర్ల కి చెందిన నకిరేకంటి ప్రసాద్ అనే వ్యక్తి కి సర్జరీ నిమ్మితం రెండు యూనిట్ల ఏ నెగటివ్ రక్తం అత్యవసరంగా కావాలి అని నగేష్ జనచైతన్య ట్రస్ట్ సభ్యులకి తెలియచేయడంతో, వెంటనే ట్రస్ట్ సభ్యులు స్పందించి ఏ నెగటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ లు అనిల్ మరియు సీతారాంపురం కి చెందిన రాజు లతో మాట్లాడి.. రెండు యూనిట్ల ఏ నెగటివ్ బ్లడ్ రక్తదానం చేపించడం జరిగింది ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం సామాజిక బాధ్యత, ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారినీ కాపాడుకోవచ్చు, కష్టాల్లో ఉన్న వారిని కాపాడుకోవడం మనిషి కనీస ధర్మం ఇది తెలుసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి రక్తదానం అనేది చాలా గొప్ప పని ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చు హుజూర్



నగర్ మరియు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మేము రక్తదానం చేస్తూ, చేపిస్తూ ముందుకు సాగుతున్నాం అన్నారుఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి, పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, నవీన్, కాశి విశ్వనాథ్, కె సాయి, జయంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రఘునాథ్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట్: జూలై31( నిజం చెపుతాం ) ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి రఘునాథ్ నగర్ లో డ్రైనేజీ సమస్య అధికంగా ఉండడంతో సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులకు సిబ్బందికి తెలియచేసి నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కి కావలసినటువంటి ఏర్పాట్లు పరిశీలించవలసిందిగా తెలియజేశారు వరంగల్ జాతీయ రహదారి లో నూతనంగా గోల్నాక నుంచి అంబర్ పెట్ వరకు వేసినటువంటి ఫ్లైఓవర్ కింద అంబర్ పెట్ డివిజన్ పరిధిలో రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతల మయం కావడంతో పాదాచారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే నూతన రహదారి నిర్మించాలని తెలియజేశారుఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్,రాజు,రాజ్ కుమార్ సంతోష్ చారి,స్థానిక బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులు చేయూత పెన్షన్ దారుల జిల్లా స్థాయి సమావేశం

హుజూర్నగర్ మండలం జులై 31 నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ఈరోజు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీ కమిటీ హాల్ నందు సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో రేపు జరగబోయే వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు చేయూత పింఛన్దారులు జిల్లా సమావేశం హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో కోదాడ రోడ్డు లో గల శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ నందు ఆగస్టు 01 తారీఖున శుక్రవారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ఇట్టి సమావేశం జరుగును ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వికలాంగుల మరియు చేయూత పెంచిన ఆత్మబంధువు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు కావున నియోజకవర్గ లో ఉన్న వికలాంగులు చేయూత ఫిక్షన్ దారులు ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశంలో జయప్రదం చేయాలని కోరుతున్నాము ఇట్టి సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార



ప్రతినిధి చలపంగ విజయకుమార్ మరియు అశోక్ కుమార్ పురుషోత్తం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పేరుపంగు అశోక్ చిన్నపంగు మహేష్ చదపంగు కిరణ్ కుమార్ బండారు బాలరాజు నందిగామ శివ పాల్వాయి విజయ్ కుమార్ ఇంటూరివీరబాబు పేరు పంగురాము చడపంగు తరుణ్ చడపంగు బాలరాజు దీర్శినాల మనోజ్ కుమార్ చడపంగు సతీష్ తదితరులు పాల్గొన్నారు

# చికెన్ షాప్ ను ప్రారంభించిన అనిల్ కుమార్ యాదవ్.

శేరిలింగంపల్లి, జులై 31 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ లో పిల్లి సాయి కుమార్ యాజమాన్యంలో నూతన చికెన్ షాప్ ప్రారంబోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ షాప్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతన రేషన్ కార్డులతో పేద ప్రజలకు ఆహార భద్రత

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 31 (నిజం చెపుతాంప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ రేషన్ కార్డుల వల్ల పేద ప్రజలందరికీ ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు. తానూర్ మండలానికి గాను 1853 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 2575 రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ సంతోషకరమైన



విషయం అని అన్నారు. పేదలకు ప్రతి నెలా బియ్యం అందిస్తున్నందుకు గానూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు ఇబ్బందులు తీరుతాయని అన్నారు.ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, ఇతర అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 31(నిజం చెపుతాం)ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ విభాగాలు, స్టోర్, ఇంజక్షన్ రూమ్, మందుల గదులను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులను, సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించి పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాలింతలు, గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణలో వైద్య సేవలు




అందించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసదుపాయాలు అందుబాటులో ఉండేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 4న వికలాంగులు, ఆసరా పెన్షన్ దారుల గర్జన సభకు ఎమ్మార్పీ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రాక

ఇచ్చోడ జులై 31,(నిజం చెపుతాం న్యూస్ టుడే)అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో.. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ అధ్యక్షతన వీహెచ్పీఎస్, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం విహెచ్పిఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి ప్రేమ్ రాజు మాదిగ పాల్గొని,, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల ఆసరా పెన్షన్ లబ్ధిదారుల గర్జన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారు ఆగస్టు 4న జిల్లా కేంద్రంలోని స్థానిక రెవెన్యూ గార్డెన్ కు మధ్యాహ్నం 3 గంటలకు వస్తున్నారు,, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడి 18 నెలలు గడిచిన వికలాంగులకు, వృద్ధులకు, వితంతులకు, ఒంటరి మహిళలకు బిడి,నేత, గీత, కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు పెంచుతామన్న పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్నందుకు ఆగస్టు 13న హైదరాబాదులో తలపెట్టిన వికలాంగుల, ఆసరా పెన్షన్ దారుల భారీ బహిరంగ సభను జయప్రదం చేయడం కోసం పెద్ద ఎత్తున జన సమీకరణతో సన్నద్ధం చేయడం కోసం




ఈ సభ జిల్లా కేంద్రంలో జరుగుతుంది కావున, పెన్షన్ లబ్ధిదారులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నాము.. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సీనియర్ నాయకులు మహబూబ్, నాందేవ్, కనక కిషన్, షేక్ షేకలు, దేవిదాస్, విలాస్, నాందేవ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, పందూరి వినయ్ సాగర్, ఆరెపల్లి గణేష్ , మడిపల్లి మనోజ్ కడదారపు భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# మహాంకాళీఅమ్మ ఈదమ్మ ఆలయాలలో రజితపరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఆగస్టు 1 (నిజం చెబుతాం)ఉప్పల్ లోని మహాంకాళీఅమ్మ ఈదమ్మ ఆలయాలలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు. బోనాల పండుగను పురస్కరించుకొని గురువారం ఉదయాన్నే అమ్మవార్లను రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహాంకలి అమ్మ ఇదమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బనకచర్ల ప్రాజెక్టుపై బిఆర్ఎస్ పార్టీ రాద్ధాంతం చెయ్యొద్దు

**- టిడిపి నాయకులు ఆదిలాబాద్ నాగన్న డిమాండ్,**

ఇచ్చోడ జులై 31,(నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో రాజకీయానికి కోసం వివాదంగా మారిన బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణ అంశంపై రాజకీయ పార్టీల మునగల కోసం తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొట్టడం తగదని రెండు తెలుగు రాష్ట్రాల నిపుణులతో నిర్ధారణ కమిటీ వేసి తీర్మానం వచ్చేదాకా రాద్ధాంతం చేయొద్దని తెలుగుదేశం పార్టీ అదిలాబాద్ పార్లమెంట్ తెలుగు యువత ఇంచార్జ్ నాగన్న అన్నారు. నిజంగా తెలంగాణకు అన్యాయం జరుగుతున్నట్లయితే పూర్తి ఆధారాలతో బయట పెడితే తెలంగాణ తెలుగుదేశం నాయకులు కూడా అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. 2016 లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో బనకచర్ల ప్రాజెక్టుకు జగన్ తో కేసీఆర్ ఎందుకు సానుకూలమనీ ప్రకటించి ఇప్పుడు రాజకీయం కోసం బనకచర్ల



ప్రాజెక్టుకు వ్యతిరేకమని తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొట్టడం నీతి తప్పిన చర్యగా అభివర్ణించారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మొదట ఇటువంటి విమర్శలు చేయకుండా ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం చూసి కాంగ్రెస్ కూడా వ్యతిరేకించడం సబబు కాదన్నారు

# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చ ల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 1 నిజం చెపుతాం) సినీ నిర్మాత ,ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ దిల్ రాజు చేతుల మీదుగా చెక్కు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డబొల్లి ఆశాజ్యోతి తండ్రి మణికుమార్ భాస్కర మెడికల్ కాలేజ్ లో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థికి ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి గారు తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 40 వేల రూపాయల చెక్కు నీ నాచారం లో సినీ నిర్మాత దిల్ రాజు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తానని ఆయన



తెలిపారు. ఈ కార్యక్రమం లో %దీ=ూ% పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ %దీ=ూ% పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 31(నిజం చెబుతాం)కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ లో గురువారం జరిగిన కాలనీ సంక్షేమ సంఘం భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ అధ్యక్ష కార్యదర్శి వర్గం సభ్యులు రామచంద్ర రెడ్డి, తిరుమల్ రెడ్డి, వీణా దేవి గీత తదితరులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల



సమాఖ్య %జజూ% అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి,నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, గంప కృష్ణ,బి.వి. నరసింహారెడ్డి, ఎస్ ఏ రహీం, తాళ్ల వెంకటేష్ గౌడ్, జై కృష్ణ, సంపత్, ప్రసాద్ రెడ్డి, చల్ల వెంకటేశ్, శేఖర్ నాయక్, బాలాజీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకులో మోసం ...

**బి ఆర్ ఎస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపడిగ చంద్రశేఖర్**

జనగాం జిల్లా జూలై 31(నిజం చెప్తాం):30వ తారీకు రాత్రి 11 గంటలకు అభిషేక్ జోషి అనే వ్యక్తి పెట్రోల్ కోసం 2.25 లీ తమ్ సాఫ్ బాటిల్ తీసుకొని పెట్రోల్ కోసం పెట్రోల్ బొంగుకు వెళ్ళాడు,తర్వాత 250 రూ ల పెట్రోల్ కావాలి అన్నాడు అప్పుడు 250 రూపాయలకు 2.33 లీ పెట్రోల్ రావాలి కానీ 2.25 లీ పెట్రోల్ కూడా రాలేదు ఇంత వచ్చిందని చూడగా రెండు లీటర్ల పెట్రోల్ మాత్రమే ఉన్నది.గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ పక్కన ఉన్న భారత్ ఎస్ ఎస్ ఎస్ సర్వీస్ స్టేషన్ లో ఈ విధంగా వాహనదారులను మోసం చేస్తున్నారని బిఎస్పి జిల్లా అధ్యక్షుడు






మడిపడిగ చంద్రశేఖర్ పోలీస్ స్టేషన్లో మరియు సివిల్ సప్లై డిపార్టుమెంటు కు తెలియజేయడం జరిగింది మరియు కలెక్టర్ కు వాట్సాప్ లో తెలియజేయడం జరిగింది,కలెక్టర్ వెంటనే స్పందించి లీగల్ మెట్రాలజీ ని మరియు సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ని చెకింగ్ కోసం 31 రోజున ఉదయం 12:30 ఏ ఎమ్ గంటలకు పంపించడం జరిగింది అధికారులు వచ్చి పెట్రోల్ మిషినును చెక్ చేయడం జరిగింది ఈ రిపోర్టర్ ను డిప్యూటీ కలెక్టర్ కి పంపిస్తాని అధికారులు తెలియజేయడం జరిగింది. తరువాత బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపడిగ చంద్రశేఖర్ ఈ సందర్భంగా వాహనదారులకు తగిన న్యాయం జరగాలని అన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 1 (నిజం చెపుతాం) హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను బుద్ధ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా, నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ చెరువు,పటేల్ కుంట, అలాగే రామంతాపూర్ పెద్ద చెరువు, చిన్న చెరువుల్లో సుందరీకరణ పూడిక తీత గురించి చర్చించడం జరిగింది.సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలోనే వచ్చి అన్ని చెరువుల ను పర్యవేక్షించి పనులు ప్రారంభిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, బైరీ నవీన్ గౌడ్, నేమూరి మహేష్ గౌడ్ కాలేరు నవీన్, ఇంద్రయ్య, జెట్ట కిషోర్, భాషపల్లి నిరంజన్ చారి, రాంరెడ్డి, ఉపేందర్, కట్ట బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మ వారి ఈదమ్మ ఆలయాలలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు ప్రత్యేక పూజలు

%ఎ% మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 1 (నిజం చెబుతాం)మహంకాళి అమ్మవారి బోనాల పండుగను పురస్కరించుకొని ఉప్పల్ లోని మహంకాళి అమ్మవారి ఈదమ్మ ఆలయాల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ఉ ప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లే విధంగా అమ్మవారి కరుణాకటాక్షాలు ఉప్పల్ ప్రజలపై ఉ



ండేవిధంగా అమ్మవారి ఎల్లప్పుడూ ఉ ప్పల్ ప్రజలను కాపాడాలని కొనియాడారుఅనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ను శాలువాతో సత్కరించి, అర్చకులు వారిని ఆశీర్వదిస్తూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని ఆశీర్వదించడం జరిగిందికార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రామాంజనేయులు, ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్ ,బంటి గౌడ్, బాలు మొదలగువారు పాల్గొన్నారు

# ఆర్ ఎస్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ కు గోదావరి జలాలు

జనగాం జిల్లా జూలై 31( నిజం చెప్తాం): ఆర్ ఎస్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ కు గోదావరి జలాలు చేరిన శుభసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు (శివకుమార్ ) యొక్క ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి మరియు రాష్ట్ర నాయకులు కిసర దిలీప్ రెడ్డి నవాబుపేట రిజర్వాయర్ ను సందర్శించి పువ్వులు, కుంకుమ, పసుపు గోదావరి జలాలకు చల్లి శాసనసభ్యులు కడియం శ్రీహరి కి మండల కాంగ్రెస్ తరుపున పెద్ద ఎత్తున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు వారితో పాటుగా దేవస్థానం చైర్మన్ ఏలె మూర్తి గారు, సీనియర్ నాయకులు నాగేందర్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నీలం మోహన్ ,బుట్టికి శ్రీలత రెడ్డి ,నాయకులు సదానందం గారు,బొట్ల భాస్కర్ ,గ్రామశాఖ అధ్యక్షులు రాంపే రాజు, పొన్నాల బుచ్చిరెడ్డి, చిటకోరు



సంపత్, భూషిగంపల ఆంజనేయులు, బండ రమేష్, సిద్దుగౌడ్, మైదాం ప్రభాకర్, అబ్బాస్, మార్పు శ్రీనివాస్ రెడ్డి,ఆయా గ్రామశాఖ అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు, మండల సమన్వయ కమిటీ సభ్యులు,ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇచ్చోడ జులై 31,(నిజం చెప్పుతం న్యూస్) తలమద్రి పల్లె దావకాన %మీు౯% ప్రశాంత్ ఆధ్వర్యంలో పట్వారి గూడ గ్రామంలో మెడికల్ %ఊ%హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. రక్తపోటు (%దీు%), మధుమేహ వ్యాధిగ్రస్తులు మరియు గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా మందులు వాడలని,మరియు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్లు,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ



కార్యక్రమంలో, సుభాష్ (%ఎమ్ఎల్హ్ఫ్ హెచ్ఓ%), సంగీత,విజయ %ాచీవీ%'%ం% మరియు రంజన ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పదవీ విరమణ పొందిన గంగాధర్‌కు ఘన సన్మానం



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 31 (నిజం చెపుతాం)జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని వ్యవసాయ శాఖలో గత 32 సంవత్సరాలుగా కార్యాలయ సహాయకుడిగా సమర్థవంతంగా సేవలందించిన గంగాధర్ నేడు (గురువారం) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొని ఆయన సేవలను ప్రశంసించారు.

# టి.ఆర్.ఎస్ (డి) పోస్టర్ మరియు మేనిఫెస్టో ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

### - టిఆర్ఎస్ ( డి) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ




భద్రాచలం జూలై 31(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాద్ గన్ పార్క్ వద్ద టిఆర్ఎస్ (డి) మేనిఫెస్టో మరియు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులందరికీ అభినందనలు తెలియజేస్తున్నాం టిఆర్ఎస్ (డి) కొత్త నాయకత్వాన్ని, యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుంది. మహిళలను, మేధావులను, తెలంగాణ అమరవీరుల కుటుంబాలను, తెలంగాణ ఉద్యమకారులను గౌరవిస్తుందిటిఆర్ఎస్ (డి) పార్టీ తెలంగాణలో ప్రత్యామ్నాయ పార్టీ. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాం. నిజాయితీ రాజకీయాలు చేస్తాం. ప్రజలకు చేరువైన మేనిఫెస్టోను రూపొందించాం. అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పోరాడుతాం. గెలుపు అంచుల వరకు చేరేవరకు నిరంతరం కష్టపడతాం. అదే మా పార్టీ యొక్క ఆలోచన, ఆశయం ,అని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు టిఆర్ఎస్ ( డి) పార్టీ తెలంగాణలో ఒక ప్రభంజనాన్ని సృష్టించబోతుంది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుంది. సకల జనుల నమ్మకాలను నెరవేర్చాలనే ఉద్దేశంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు అగ్రవర్ణ పేదల యొక్క కష్టాల కడలి ఆధారంగా ఏర్పడినదే మా టిఆర్ఎస్ ( డి) పార్టీ అని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారుఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొత్తూరు శంకర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరాల రాంబాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బొక్క నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మాడవీధుల అభివృద్ధిలో సర్వం కోల్పోయిన చిరు వ్యాపారస్తులను ఆదుకోవాలి...

### - దేవస్థాన ఆధ్వర్యంలో వ్యాపార సముదాయాన్ని నిర్మించి ఇవ్వాలి
### - సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



భద్రాచలం జులై 31( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన మాడవీధుల అభివృద్ధిలో సర్వం కోల్పోయిన చిరు వ్యాపారస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని దేవస్థానం ఆధ్వర్యంలో వ్యాపార కాంప్లెక్సను నిర్మించి చిరు వ్యాపారస్తులకు తక్కువ ధరలకు అద్దెలకు ఇవ్వాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం రామాలయ మాడవీధుల అభివృద్ధి కోసం కూల్చివేసిన దుకాణ సముదాయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు కూల్చివేతలతో సర్వం కోల్పోయామని చిన్నచిన్న షాపు లలో అద్దెలకుంటూ రామయ్య ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న తమకు ఇప్పుడు నిలువ నీడ లేకుండా పోతుందని తమ ఆవేదనను మచ్చ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ భద్రాచలం రామాలయ అభివృద్ధిని ప్రతి ఒక్కరు స్వాగతించాల్సిందేనని అదే సందర్భంలో ఎన్నో ఏళ్లగా రామయ్య ని నమ్ముకుని షాపులను అద్దెలకు తీసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవించే వందలాది కుటుంబాలు ఈరోజు వీధిన పడుతున్నాయని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వ దేవాదాయ శాఖ అధికారులపై ఉందని అన్నారు. మాడవీధులకు ఆటంకం లేకుండా దేవస్థానం ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్సను నిర్మించి చిరు వ్యాపారస్తులకు సాధారణ ధరలకు అద్దెకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఉన్న నిర్మాణాలను కూల్చేసిన అధికారులు ఆ వ్యర్థాలను తొలగించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని అప్రభావంతో రామయ్య దర్శనానికి వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని వెంటనే ఆ వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఒకటవ వార్డు కన్వీనర్ ధనకొండ రాఘవయ్య అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పార్వతి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి అజయ్ కుమార్ ఉపేంద్ర కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టిఫికేషన్ రాకముందే పెస .. గ్రామసభ తీర్మానం ఏమిటి..

### - ఆదివాసి సంఘాల.. సమన్వయ కమిటీ



చర్ల జులై 31(నిజం చెపుతాం) ఏజెన్సీలో మద్యం టెండర్ల నోటిఫికేషన్ రాకముందే వైఎస్ఆర్ గ్రామసభల తీర్మానం ఏమిటని ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ పాయం సత్యనారాయణ అన్నారు మండల కేంద్రంలో గురువారం మాజీ ఎంపీపీ గొంది ముయ్యన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతాలలో మద్యం షాపుల టెండర్లు విధానము ఆయా పంచాయతీ పరిధిలో గల పార్లమెంటు చట్టం పెస, ప్రకారంగా ఒకటి బై మూడవ వంతు కోరం గ్రామ సభలో ఆదివాసీలు ఉండాలని అన్నారు. పార్లమెంటు చట్టానికి వ్యతిరేకంగా తూతూ మంత్రంగా పెస గ్రామసభ పెట్టి అధికారులే గ్రామసభ పూర్తి అయినట్టు తీర్మానాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అలా తప్పుడు పెస తీర్మానాలు చేస్తే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారఅధికార పార్టీ మంత్రులకు ఎమ్మెల్యేల ఒత్తిడిలకు లోనై పార్లమెంటు చట్టాన్ని ఉల్లంఘిస్తే ఆదివాసి సంఘాలు చూస్తూ ఊరుకోమని మండిపడ్డారు మేజర్ పంచాయతీ పరిధిలో, ఆదివాసి ప్రజలకు రెవెన్యూ భూమి సమస్య సహజ వనరుల అన్యాక్రాంత సమస్య ఉంద ని ముందుగా వీటిపై ప్రభుత్వం పెస గ్రామసభ నిర్వహించి ఆదివాసులకు ఆర్థిక ఫలాలు పెస పార్లమెంట్ చట్టం1996-98 ప్రకారం 2011 పకడ్బందీగా అమలు చేయాలని కోరారు ఈ సమావేశంలో గోండ్వాన సంక్షేమ పరిషత్ వర్క్ ప్రెసిడెంట్ పూనెం. వర ప్రసాదు, ఆదివాసి విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఇర్ప. ప్రకాష్ దొర, జిఎస్పి నాయకులు.ఇర్ప. అరుణ్ కుమార్, తాటి వెంకటరావు,బీరబోయిన.శేఖర్. తదితరులు పాల్గొన్నారు

# ఆకాంక్ష మేళా కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే




భద్రాచలం జులై 31(నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం, నరసాపురం గ్రామంలో రైతు వేదిక వద్ద ఆకాంక్ష మేళా సందర్భంగా సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,రైతులకు అవగాహన కోరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని రైతులందరూ పాల్గొని విధి విధానాలు తెలుసుకొని పంట పొలాలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల రైతులు, గ్రామస్తులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి

### - రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
### - ఇదేనా ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం అంటే, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే నా ఇందిరమ్మ ఇల్లు
### - సిపిఎం పార్టీ మధిర డివిజన్ మడిపల్లి గోపాల్‌రావు



బోనకల్ జూలై 31,నిజం చెపుతాం రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ గ్రామ కమిటీలకు ఉన్న చట్టబద్ధత ఏమిటని, వారు లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని, భవిష్యత్‌లోనూ ఇదే పరిస్థితి కొనసాగితే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కార్యక్రమాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారితో బోనకల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ సెంటర్ మీదుగా తాసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తీశారు. తాసీల్దార్ కార్యాలయం ముందు రెండు గంటల పాటు ధర్నా చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామ సభల ద్వారా అధికారులే లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కాంగ్రెస్‌లో ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులా, ఇతర పార్టీలలో ఉంటే వారు అర్హులు కాదా అని ప్రశ్నించారు. కేవలం కాంగ్రెస్‌కు చెందిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని, ఇదెక్కడి ప్రజాస్వామ్యం అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు, వితంతువులకి, వికలాంగులకు, ఒంటరి మహిళలకు రాజకీయాల పేరుతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. పెద్ద పెద్ద ఇల్లు ఉన్నవారికి, పొలాలు, ట్రాక్టర్లు, కార్లు ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మద్దెల రమాదేవి స్పందిస్తూ.. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అర్హులైన వారందరికీ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. మంజూరైన వారిలో అర్హత లేకపోతే విచారణ చేసి తొలగిస్తామన్నారు. తాసీల్దార్ హామీతో ధర్నాను ముగించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారి సురేశ్, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యుడు పాపినేని రామ నరసయ్య, సీనియర్ నాయకుడు చింతలచెరువు కోటేశ్వరరావు, తుళ్లూరు రమేశ్, బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు,గుడ్డూరి ఉమ, నోముల వెంకట నరసమ్మ, పసుపులేటి నరేశ్, కందికొండ శ్రీనివాసరావు,బండి శ్రీనివాసరావు, గుమ్మ ముత్తారావు, గుగులోతు నరేశ్,మర్రి తిరుపతిరావు, వివిధ గ్రామాల నుంచి ప్రధానంగా తూటికుంట్ల గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ అండ్. బి. సార్లూ ఈ గంతలు పూడ్చండి జర!





### - వాహనదారులకు ప్రాణ సంకటం మారిన ఆర్ అండ్ బీ రహదారులు

చర్ల జూలై 31( నిజం చెతాం) మండలంలోని ఆర్ అండ్ బి రహదారులు వాహన దారులకు ప్రాణ సంకటంగా మారాయి.దీంతో వారు డి ఈ సార్ ఈ గుంతలు పూడ్చండి తమ ప్రాణాలు కాపాడలని వేడుకుంటున్నారు.మండలంలోని గుంపెనగూడెం గ్రామం నడిమధ్యన ప్రధాన రహదారిపై పెద్ద గుంట ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.. అయినప్పటికీ ఏ అధికారి పట్టించుకోవడం లేదు వందలాది ఇసుక లారీలు 30 నుండి 40 టన్నుల సామర్థ్యం బరువు తో అతివేగంగా ప్రధాన రహదారిపై వెళ్తున్నాయి..లారీల తాకిడికి వారం రోజుల్లోనే రోడ్డు పూర్తిగా పాడైపోయింది. దీనికి తోడు వర్షం పడితే గుంతల్లో నీరు చేరుకొని రాత్రి వేళల్లో గుంతలు కనబడక వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. ప్రభుత్వం అభివృద్ధి అంటూ చర్ల వెంకటాపురం మండలాల్లో సుమారు 25 ఇసుక రాంపులు మంజూరు చేసింది అభివృద్ధి ఏమో గాని కోట్లాది రూపాయలు హెచ్చించి బీటీ రోడ్లు చేపడితే నిత్యం వందలాది లారీలు తిరగడంతో టన్నేజీల బరువుకు కారణంగా పూర్తిగా బీటీ రోడ్లు దెబ్బతిన్నాయి ఎక్కడ చూసినా మోకాల్లో గోతులు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారాయి.. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు....

# ఐ టి సి మరియు రోటరీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లు అందజేత



భద్రాచలం జులై 31(నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: బూర్గంపాడు మండలం ఐ టి సి మరియు రోటరీ ఆధ్వర్యంలో గురువారం నాడు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లను మొరంపల్లి బంజర పీహెచ్సీ నందు సుమారు 15 కిట్లు మరియు బూర్గంపాడు సిహెచ్సి నందు సుమారు 15 కిట్లను అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని పుట్టే పిల్లలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండకూడదని వారికి పది రకాల పౌష్టికాహారాన్ని అందజేశామని, గర్భిణీ స్త్రీలకు పోషకాహార లోప సమస్యలు ఉండకూడదని పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వారి ఆరోగ్యం, పుట్టబోయే పిల్లల ఆరోగ్య రీత్యా తగిన జాగ్రత్తలు డాక్టర్ల సలహా మేరకు పాటించాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఐ టి సి సీనియర్ మేనేజర్స్ చెంగల్ రావు,చాంద్ పాషా, డిపి రాయ్ తెలియజేశారు, హాస్పిటల్ డాక్టర్స్ కే శ్రావణి గైనకాలజిస్ట్, డాక్టర్ తిరుపతి డెంటిస్ట్ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెరవేరుతున్న ఆడబిడ్డల కల ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు





జూలై 31 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి ఈరోజు వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలంలో వెంగనపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేసిన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మరియు జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ వెంగనపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకర్ల గ్రామంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు ప్రజలు ఘన స్వాగతం





**- మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు చావా వెంకట్రామారావు ఆధ్వర్యంలో భారీగా 96 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది**

**- మీ అందరి దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

జూలై 31 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధిప్రజలందరి సహకారంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో16 లక్షల మంది పేర్లను పాత రేషన్ కార్డులలో చేర్చడమైనది కొత్తగా 5.06 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమైనది వారందరికీ సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది పేదల ముఖంలో సంతోషాల వెలుగు కనబడతావుంది నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకం పూర్తి సబ్సిడీతో ఐదు లక్షల రూపాయల ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి వస్తుందని ఎవరు కూడా అధైర్య పడవద్దని అన్నారు బిఆర్ఎస్ చేసిన అప్పులకు ప్రతినెల 6,300 కోట్లు రూపాయలు అప్పు కట్టడం జరుగుతుందని బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు నాలుగు సార్లు 25 వేల చొప్పున రుణమాఫీ చేసిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండులక్షల లోపు రుణాలన్నీ ఒకేసారి రుణమాఫీ చేయటం జరిగిందని చెప్పారు రైతు బంధు పథకం మొత్తం తొమ్మిది రోజులలో 900 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది సీతారామ ప్రాజెక్టు కాలువ జూలూరుపాడు నుండి వైరా చెరువుకు మళ్ళించడం కోసం 100 కోట్లు శాంక్షన్ చేయించి త్వరితగతిన పూర్తి చేయించి వైరా రిజర్వాయర్కు నీళ్లను విడుదల చేయించడం జరిగింది. ఏ ప్రభుత్వంలో ఇవ్వనటువంటి ప్యాకేజీ రైతులకు ఇవ్వడం జరిగింది ఒక్క ఎకరాకు 26 లక్షల రూపాయల చొప్పున రైతులకు ఇవ్వడం జరిగింది గ్రామంలో నాయకులందరూ కలిసికట్టుగా ఉండి గ్రామాభివృద్ధి చేసుకోవాలని ఎవరి కార్యకర్త వారి దగ్గరే ఉండాలని ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను అందరికీ సమన్యాయం చేస్తానని అన్నారు చావా వెంకట రామారావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో 40 సంవత్సరాల క్రితం ఎస్సీ కాలనీ లో ఇండ్లు ఇవ్వడం జరిగింది ఆఇళ్లన్నీ ఇప్పుడు వాన కురుస్తూ గోడలు నానిపోతూ శిథిలావస్థకు చేరినవి కావున కాలనీలోని తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన వారందరికీ మరల ఇండ్లు ఇవ్వాలని కోరడమైనది ఇంకా కొన్ని మట్టి రోడ్లు బురదమయంతో వర్షాలకు ఇబ్బందిగా నీళ్లు నిలిచి ఉన్న రోడ్లు గ్రామంలో ఉన్నవి అవి కూడా సిసి రోడ్లు ఇవ్వాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగిలాల్ నాయక్ మాజీ ఎంపీటీసీ సతీష్ రోకటి సురేష్ మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు కళ్యాణం వెంకటప్పయ్య జూలూరుపాడు మండల సోషల్ మీడియా మాడుగుల నాగరాజు పిఎసిఎస్ చైర్మన్ భిక్షం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరి సుమంత్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్తినేని నరసింహారావు మెంతుల కృష్ణ అల్లడి పెద్ద నరసింహారావు చిమట పుల్లయ్య పాతర్లపాటి వెంకయ్య ముత్తినేని గోపి పాతర్లపాటి సతీష్ మిరియాల కిరణ్ కిన్నెర దేవయ్య బెజవాడ సీతయ్య గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన.



బోనకల్,జూలై31 నిజం చెపుతాం మండల పరిధిలోని చిరునోమల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వేముల సాగరిక నాగరాజు దంపతుల ఇంటికి గురువారం మండల యూత్ అధ్యక్షులు జనప్రియ కుమార్ ,మాజీ జేపీటీసీ సుదీర్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు,పేదల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అందిస్తారని తెలిపారు,మొదటి దశలో ఇంటిని నిర్మించే లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు,పేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు,ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచు పుల్లారావు,గూడ నరసయ్య,పిల్లలమర్రి నాగేశ్వరావు పాల్గొన్నారు.ం

# ప్రైవేటు పాఠశాల నిర్వహణపై విచారణ జరిగి నెల గడుస్తున్నా, చర్యలు తీసుకోని అధికారులు..

**- మామూలు'గా తీసుకున్న అధికారుల తీరుపై అనుమానాలు.**

**- చర్యలు తీసుకోవడంపై ఎందుకీ జాప్యం.**

తిరుమలాయపాలెం, జూలై 31 నిజం చెపుతాం న్యూస్,,మండలపరిధి లోని బచ్చోడు గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగాహచైతన్య పేరుతో ఓ ప్రవేట్ పాఠశాల నడుపుతున్నారని ఈ నెల రెండో తేదీన వార్తను ప్రచురించగా నాలుగో తేదీన మండల విద్యాశాఖ అధికారి వచ్చి విచారణ చేసి ఆ నివేదికను జిల్లా విద్య శాఖ అధికారికి అందించామని తెలిపారు. విచారణ జరిగి సుమారు నెల రోజులు కావస్తున్నా ఇంతవరకు ఆ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంపై చరవాణి ద్వారా డీఈఓ ను వివరణ అడుగుదామని అనేకసార్లు ప్రయత్నించినా స్పందించడం లేదు. కనీసం వాట్సాప్ లో పంపిన సమాచారాన్ని కూడా చూసి సమాధానం చెప్పడం లేదు. అధికారులు స్పందించకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**డీఈవో కు నివేదిక అందిందా...**

వార్త ప్రచురించిన మరుసటి రోజు ఎంఈఓ విచారణకు వచ్చి, ప్రత్యక్షంగా ప్రభుత్వ నిబంధనలకు ప్రవేట్ పాఠశాల నడుపుతున్నారని తెలిసి, అర్హత లేని వారితో విద్య బోధనలు ఇస్తున్నారని గుర్తించామని నివేదికను డీఈవో కు అందజేస్తామని తెలిపారు. కానీ అసలు విచారణ చేసిన నివేదిక డీఈఓకి అందించరా.లేదా.అనే అనుమానాలు కూడా గ్రామస్తుల నుండి వినిపిస్తున్నాయి. అసలుఆ[illegible]దరు పాఠశాల యజమాని తీసుకున్న పర్మిషన్ పైన అధికారుల సంతకాలు కూడా లేకపోవడం, విచారణ జరిగిన తర్వాత కూడా ' మామూలు ' గా తీసుకోవడంపలు అనుమానాలకు వ్యక్తం అవుతున్నాయి.

# పదవి విరమణ పొందుతున్న డి పి ఆర్ ఓ ఎడ్ల రమేష్ కుమార్ ను ఘనంగా సన్మానించిన సాంస్కృతిక సారధి గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్

నాగారం జులై 31.నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎడ్ల రమేష్ కుమార్ గత 30 సంవత్సరాలుగా పౌర సంబంధాల శాఖలో పనిచేసి అందరి మన్ననలు పొంది గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పదవి విరమణ వీడ్కోలు సమావేశంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలియజేసిన సాంస్కృతిక సారధి గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కళాకారులు తదితరులు పాల్గొన్నారు



# షైన్ హై స్కూల్ లోఘనంగా నిర్వహించిన గ్రీన్ డే సెలెబ్రేషన్స్...

బోనకల్ జూలై 31 నిజామ్ చెపుతాం స్థానిక షైన్ హై స్కూల్ లో గ్రీన్ డే సంబరాలు అంబరాన్ని అంటాయి, చిన్నారులు ఆట, పాటలతో పాఠశాల వాతావరణం పండుగలా మారింది.. విద్యార్థులకు ప్రకృతిని పరిరక్షించే విధంగా ఎలా ఉండాలో చెబుతూ మొక్కలు నాటించారు.పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించే విధంగా నీటిని వృధా చేయకుండా ఉండటం,ప్లాస్టిక్ నివారణ, చెట్లను నరకకుండా ఉండటం,చెత్త కుండీలు వాడటం,పరిసరాల శుభ్రత మొదలగు అంశాల మీద పూర్తి స్థాయి అవగాహనా పాఠశాల లో ఇస్తున్నాం అని తెలిపారు..విద్యార్థులను, ఉపాధ్యాయులను కరెస్పాండంట్ అన్సార్ పాషా,ప్రిన్సిపాల్ శ్వేత అభినందించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులతో పాటు పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్



లాల్ మియా, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ బృంద%శీ% పాల్గొన్నారు.

# ఆదివాసి సేన బజార్ హత్నూర్ మండల కమిటీ ఎన్నిక

**- ఆధ్యక్షునిగా అత్రం శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా గేడం సోనే రావు ఎన్నిక**

నియోజకవర్గ ప్రతినిధి జులై 31( నిజం చెపుతాం): బజార్ హత్నూర్ మండలంలోని మడ గూడ గ్రామంలో ఆదివాసి సేన బజార్ హత్నూర్ మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని మడగూడ గ్రామ పటేల్ మడగూడ రాయి సెంటర్ రాయి సెంటర్ సార్మేడి ఆధ్వర్యంలో ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా ఆధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్ ఆధ్యక్షతన ఆదివాసి సేన నాయకులతో మడ గూడ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి అదివాసి సేన బజార్ హత్నూర్ మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు ఆదివాసి సేన బజార్ హత్నూర్ మండల కమిటి ఆధ్యక్షులుగా అత్రం శ్రీకాంత్ మండల ఉపాధ్యక్షులుగా అత్రం రవి మండల ప్రధాన కార్యధర్శిగా గేడం సోనేరవ్ సంయుక్త కార్యధర్శిగా ఉయిక నాందేవ్ చింతల్ సాంగ్వీ కోశాధికారిగా ఆత్రం నాగోరావు మండల కమిటి సభ్యులుగా మడవి నగేష్ కనక శంకర్ అత్రం తెలంగ్ రావు మడవి శంకర్ అనక లక్ష్మన్ కోరెంగ రాజు అత్రం మనోజ్ అత్రం ఓం ప్రకాశ్ అర్క



వమాన్ రావు అత్రం నవనీత్ మొత్తం15 మందితో ఆదివాసి సేన మండల కమిటిని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కోవ దౌలత్ రావు మొకాశి ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, ఆదివాసి సేన జిల్లా ఉపాధ్యక్షులు ఉయక శ్యాంరావ్,మండడి లక్ష్మణ్ , అడేం పోల్లన్న, కోట్నక గణేష్ దుర్వ కోసేరావు తదితరులు పాల్గోన్నారు,

# షరతులు లేకుండా బీడీ కార్మికుల అందరికీ జీవన భృతి అమలు చేయాలి

**- టి యు సి ఐ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో ధర్నా**

**- జీవన భృతి అమలు చేయకపోతే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం తప్పదు**

**ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా. (టి యు సి ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 31 (నిజం చెపుతాం బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్, (టియుసిఐ) ఆధ్వర్యంలో గురువారం రోజునిర్మల్ జిల్లా కేంద్రం లో గల ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా, ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ రోలర్స్ బీడీ ప్యాకర్స్,నెలసరి ఉద్యోగుల కు, జీవన భృతి అందజేసి ఆదుకోవాలని రేవంత్ రెడ్డి సర్కార్ను డిమాండ్ చేశారు 2014 ఫిబ్రవరి 28 నాటికి మన జిల్లాలో 63 వేల మంది బీడీ కార్మికులు మాత్రమే జీవన భృతి పొందుతున్నారని ఇంకా 40 వేల మందికి ఎలాంటి జీవనభృతి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమ పై ఆంక్షలు విధిస్తూ బీడీ కట్టపై పుర్రె ఎముకల గుర్తు ముద్రించడంతో బీడీ పరిశ్రమపై 28% జిఎస్టి విధించడంతో బీడీ పరిశ్రమ రోజురోజుకు క్షీణించి నెలకు లో 8 రోజులు పని మాత్రమే దొరుకుతా ఉంది పని లేక కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరిని ఆదుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం ద్వారా కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవన భృతి కల్పించాలని కోరారు.రేవంత్ రెడ్డి




సర్కార్ ఎన్నికల్లో హామీ ప్రకారం చేయూత పథకం ద్వారా 4000 జీవన భృతి ఇస్తామని హామీ ఇచ్చి 20 నెలల కాలం గడిచినప్పటికీ అమలు చేయకపోవడం బాధాకరమని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డి సర్కారుకు నిరాశ తప్పదని హెచ్చరించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని కనీస పెన్షన్ 9000 అమలు చేయాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ జారీ చేసిన జీవ 282ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడులను విరమించుకోవాలి రాష్ట్ర అసెంబ్లీ లేబర్ కోడుల ఆమాలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని సామాజిక భద్రత కల్పించి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఏం బక్కన్న జిల్లా కార్యదర్శి ఆర్ రామ లక్ష్మణ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కె లక్ష్మి టి యు సి ఐ జిల్లా నాయకులు రేష్మ. ముత్తక్క. గంగామణి సరస్వతి పుష్ప కవిత పద్మ తదితరులు లు పాల్గొన్నారు.

# చీటకోడూర్ వంతెనల పనులను వెంట నే పూర్తి చేయాలి

జనగాం జిల్లా జూలై 31 (నిజాం చెప్తాం):ఆది సాయన్న,మొహమ్మద్ యాకూబ్ పాషా.వంతెన పనులు పూర్తి చేయాలని డిమాండ్ నిర్లక్ష్యానికి నిరసనగా 4వ రోజు రిలే దీక్ష మద్దతు తెలిపిన మహమ్మద్ యాకుబ్ పాషా,సీపీఐ ఆది సాయన్న గానుగుపాడు చీటకోడూర్ వంతెనల పనులను వెంట నే పూర్తి చేయాలని కోరుతూ బ్రిడ్జి సాధన సమితి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి యాసరపు కరుణాకర్,ఇరుగు సిద్దులు ఆధ్వర్యంలో కొన సాగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన మహ మ్మద్ యాకుబ్ పాషా సంఘానికి పూర్తి మద్దతు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ.."గానుపహాడ్ వంతెన పనులు 2023లో ప్రారంభించినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా నిలిపి వేశారు. అయితే అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు పునఃప్రారంభం కాలేదు. దీని నేపథ్యంలో సాధన సమితి నాయకులు పలుమార్లు అధి కారులను కలిసి వినతులు చేసినా స్పందన లభించలేదని తెలిపారుజనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కూడా పలుమార్లు అధికారు లకు ఫోన్ చేసి వంతెన పనులను పూర్తిచేయాలని కోరినప్పటికీ అధికా రుల నిర్లక్ష్యం కొనసాగుతుండటం దురదృష్టకరమన్నారు.ఈ నిర్లక్ష్యం కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, ఇటీవల ఓ కారు వంతెనలో పడిపోయిన సంఘటన ఉదా హరణగా నిలుస్తుందని యాకుబ్ పాషా పేర్కొన్నారు.ఇంతటి ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్నప్పటికీ



అధికారులు స్పందించకపోవడం బాధాకరం. ఇలాంటి పరిస్థితే కొనసాగితే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి ఉంటుంది. ఉద్యమాల పుట్టి నిల్లు అయిన జనగామ, ప్రజల హక్కుల కోసం పోరాడిన గడ్డ ఇది అని హితవు పలికారు.ఇప్పటికైనా గానుపహాడ్ నుండి హుస్నాబాద్, చీటకోడూర్ వరకూ వంతెనల పనులను తక్షణం పూర్తిచేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సాట్ల బాలరాజు,సీపీఐ జిల్లా,మండల నాయకులు జురవి రమేష్,చల్లోజు మల్లేశం,జేరిపోతులు శ్యామ్,గొంగల్ల కుమార్, చీటకోడూర్ మాజీ సర్పంచ్ లు బోట్ల సాయిలు,రావుల రాజయ్య,కొమురయ్య,మునిగే కళ్యాణ్,గడ్డం ఉపేందర్,రఘు,రమేష్,విజయ్ కుమార్,సుధాకర్,సంతోష్,ధర్మందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అలుపెరగని పోరాటయోధుడు అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూణెం లింగన్నకు న్యూడెమోక్రసీ నివాళి

తిరుమలాయపాలెం జులై 31 నిజం చెప్పుతం న్యూస్,, ప్రతిఘటన పోరాటయోధుడు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూణెం లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో లింగన్నకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మండల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న తన యవ్వన జీవితం మొత్తం ఆదివాసి హక్కుల కొరకు పోడు సాగుదారుల కొరకు దున్నేవాడికే భూమి దక్కాలని నిరంతరం పోరాటం చేసి రాజ్యం చేత హత్యగావించబడి నేటికి ఆరు సంవత్సరాలు పూర్తి అవుతుంది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ లింగన్నకు ఘనంగా నివాళులర్పిస్తుంది. కామ్రేడ్ లింగన్న నమ్మిన సిద్ధాంతం కొరకు కడవరకు పని చేశారు దోపిడీ పీడన అణిచివేత లేని సమాజం కొరకు అడవులను అడవిలో ఉన్న ఖనిజ సంపదను కాపాడుతూ కార్పొరేట్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా నిలబడి ఉద్యమాన్ని నడిపించినవాడు. కామ్రేడ్ లింగన్నను 2019 జూలై 31న కేసీఆర్ ప్రభుత్వం కర్కషంగా భూటకపు ఎన్కౌంటర్ చేయడం జరిగింది. ఎన్కౌంటర్లు మొత్తం బూటకమేనని నక్సలైట్లను ఏరి పారేస్తామని ఒకపక్క మతోన్మాదాన్ని తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల పేరుతోనే అడవులను జల్లెడ పట్టడం మరోపక్క 2026 మార్చి వరకు నక్సలైట్లును ఏరిపారెతెస్తామని చెప్పి అమిత్ షా ప్రకటనలు హాస్యాస్పదంగా ఉ



న్నాయని భూమి ఉన్నంతకాలం ప్రశ్నించే తత్వం మిగిలిపోతుందని నక్సలిజాన్ని అంతమందించడం ఎవరి తరం కాదని వారు అన్నారు. కామ్రేడ్ లింగన్న ఆశయాలు వారు అందించిన రాజకీయాలు నేటి యువతరానికి ఆదర్శంగా ఉన్నాయని ఆశయ సాధనలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ముందుకు సాగుతున్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి గ్రామ కార్యదర్శి ఆడెపు నగేష్,బింగి శ్రీను, సకినాల వెంకన్న,రామకృష్ణ, సంజీవ,ఎన్నబోయిన ఉప్పయ్య, తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - 27వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా 3కోట్ల 36లక్షలు రూపాయలతో పనులు

రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ జులై 31( నిజం చెపుతాం)బీ మున్సిపల్ 27 వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా 3కోట్ల 36లక్షలు రూపాయలు తో తిరుమల కాలనీ సి సి రోడ్డు, అండర్ గ్రౌండ్, వెంకటేశ్వర కాలనీ పార్కు అభివృద్ధి పనులను ప్రారంభించారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శ%శీ%కర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మెరుగైన రోడ్డు సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో అభివృద్ధి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర కాలనీ పర్యటనలో మాజీ తహసిల్దార్ సరాపు జగదీశ్వర్ దంపతులను మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ విజయశ్రీ మురళీ మోహన్(అప్పి), మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,కాలనీ వాసులు జగదీశ్వర్, విశ్వనాథ్,కొత్త రమేష్,,పోలేపల్లి అంజయ్య గౌడ్, జగన్ గౌడ్ శుక్లవర్ధన్ రెడ్డి,నవీన్ సమీర్,అంజద్



గోరి,వెంకట్ రెడ్డి, రాము, నేతలు అగ్గనూర్ విశ్వం, అగ్గనూర్ బస్వ%శీ%,చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం,అందే మోహన్ ముదిరాజ్,,కృష్ణ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, మసూద్ ఖాన్, నవీన్ గౌడ్, సందీప్ గౌడ్,మంగ అశోక్, మంగ మధు, బాలలింగం కుమార్, కొప్పునూరి ప్రవణ్, గోపాల్, బచ్చలి నరేష్, మహమ్మద్, గంగమోని సత్తయ్య , మొక్షిత్, వినెట్ జమీల్, మాధువలు యాదవ్, దిలీప్, నల్లమోని శ్రీదర్, బాల గంగాధర్ తిలక్, సాయి రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవమూర్తుల దివ్య ప్రతిష్ట కార్యక్రమం

హుజూర్ నగర్ మండలం జులై 31 నిజం చెపూతాం న్యూస్ (రూరల్)హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ శాల్మలి కంద ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు శ్రీనమ్మళ్వరుల ఉత్సవమూర్తుల మరియు మనవాళమామునుల ఉత్సవమూర్తుల దివ్య ప్రతిష్ట కార్యక్రమం స్వస్తిశ్రీ విశ్వనామ సంవత్సరము దక్షిణాయనం వర్ష ఋతువు శ్రావణమాసం శుక్లపక్షం దశమి తుల లగ పుష్కరాంశము నందు తేదీ 03- 08 -2025 ఆదివారము సుముహూర్తం మధ్యాహ్నం గం 12 :15 నిమిషాలు దైవ సన్నిధిలో శ్రీనమ్మాళ్ళురుల ఉత్సవమూర్తులు మనవాళ్ళ మ్మమునుల ఉత్వమూర్తుల ఎదురుగా ప్రతిష్ట కార్యక్రమ జరుపుటకు శ్రీమాన్ ముడంబై పవన్ కుమార్ ఆచార్యులు ఆస్థాన యజ్ఞచార్యులు సప్త సోదరుల స్థానచార్యులు మరియు అర్చక స్వాములు వారు అధ్వర్యంలో ధర్మకర్తల మండలి వారు నిర్మించినారు దాతలు శ్రీమన్ కందాల గిరిధరచార్యులు కోమలి దంపతులు హైదరాబాద్ వాస్తవాలు మరియు శ్రీమన్ వేదాంత కృష్ణమాచార్యులు ధర్మపత్ని సుజాత దంపతులు హైదరాబాద్ వాస్తవాలు భగవత్ బంధువులు ఇట్టి ప్రతిష్ట కార్యక్రమమునకు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు




కావలసిందిగా కోరడమైనది ఇట్టి పవిత్ర కార్యక్రమాలకు భక్తులు తమ శక్తానుసారముగా విరాళాలు ఇచ్చి దాత శ్రీ ములుగు భాస్కర్ ప్రసాద్ ధర్మపత్ని వీణ దంపతులు పదివేల రూపాయల సమర్పించినారు మిగతావారు కూడా దైవభక్తి మీద ప్రేమతో సహకరించవలసిందిగా కోరుచున్నాము ఇట్లు ఆలయ ధర్మకర్త మండలి నిర్వహణ అధికారి మరియు సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమునకు జయప్రదం చేసినారు

# ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందించాలి అంటూ ఎమ్మెల్యేకు వినతి పత్రం

జూలై 31 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి జూలూరుపాడు వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండలంలో ఉన్న ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందేలాగా కృషి చేయగలరు అంటూ విద్యార్థి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, బానోత్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వినతిపత్రం అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందేలాగా కృషి చేస్తాను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు రావాలి అంటూ ఎంతో గొప్ప కార్యక్రమాన్ని చేపట్టింది ఈ కార్యక్రమంలో భాగంగా ముందు వెనుక అనేది రావచ్చు కాకపోతే మండలంలో కాదు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పేదవారికి ఖచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఆయనకు భరోసా ఇచ్చారు అని, భానోత్ రాంబాబు నాయక్ తెలియజేశారు.







# ఎట్టకేలకు ప్రారంభం అయినా రోడ్డు పనులు



తలమడుగు జులై 31( నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండల కేంద్రం లోని ప్రజలతో పాటు మండలానికి చుట్టూ పక్కల గల గిరిజన గ్రామల ప్రజలు ఎప్పుడు ఎప్పుడా అని ఎదురు చూస్తున్న మండల కేంద్రం లోని 800 మీటర్ల బీటి రోడ్డు ప్రధాన రహదారి నిర్మాణ పనులు ఎట్టకేలకు గురువారం ప్రారంభం అయ్యాయి గత కొన్ని సంవత్సరాల నుండి వర్షకాలం లో బురదతో ఇబ్బంది పడుతున్న ప్రజానీకానికి ఈ రోడ్డు పనులు నోట్లో తీపి పెట్టినట్లు అయ్యింది గతం లో ఎన్నో సార్లు నాయకులకు అధికారులకు నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామం లోని యువత గ్రామస్తులు పలుమార్లు వినతి పత్రాలు అందించారు అయితే చేస్తాం మొదలు పెడతాం అనే మాట వచ్చిన ప్రతిసారి ఆశ రెక్కెంతించిన నాయకులు అధికారులు ఎట్టకేలకు ఆ మాట నిజం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రజల సమస్యను గుర్తించినందుకు అలాగే హమ్మయ్య ఇప్పటికైనా రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయని సంతోషం వ్యక్త పరుస్తున్నారు

**పడిగేలా నారయణ్ రెడ్డి. స్థానికుడు...**



రోడ్డు పనులు మొదలు అవ్వడం చాలా సంతోషం చినుకు పడితే చిత్తడిగా మారుతుంది ఈ బురద వల్ల కొన్ని సందర్బలలో వాహనాలు స్కిడ్ అయ్యాయి నడక నరక ప్రాయంగా ఉంటుంది ఈ రోడ్డు మీద నిత్యం మండల కేంద్రానికి ఏదో ఒక పని మీద వచ్చే ప్రజలు సరైన రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నారు ముఖ్యం గా వర్షాకాలం లో అయితే ప్రయాణం చాలా ఇబ్బంది ఉంటుంది ఇకనైనా నాయకులు అధికారులు కలసి త్వరలోనే రోడ్డు పనులు అయ్యే పూర్తి చేసే విధంగా చూడాలి

# లంగర్ హౌస్ గ్రంథాలయాన్ని తరలించవద్దు: అఖిలపక్ష నాయకుల డిమాండ్...

గండిపేట్, జులై 31 (నిజం చెపుతాం): అతి పురాతనమైన ప్రసిద్ధి చెందిన లంగర్ హౌస్ గ్రంథాలయాన్ని కార్వాన్ కు తరలించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారని, లైబ్రరీ వద్ద లంగర్ హౌస్ కు చెందిన అఖిలపక్ష నాయకులు గ్రంథాలయాన్ని అభివృద్ధి పరిచి నూతన పునర్నిర్మానం చేయాలని డిమాండ్ చేశారు. గ్రంథాలయాన్ని తరలిస్తున్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక అఖిలపక్ష నాయకులు గురువారం ఉదయం గ్రంథాలయం వద్ద వెళ్లి పరిశీలించారు. ఈ గ్రంథాలయం ఎందరికో స్ఫూర్తినిచ్చిందని గ్రంథాలయాన్ని ఎట్టి పరిస్థితుల్లో లంగర్ హౌస్ నుంచి తరలించ వద్దని బిజెపి హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ గ్రంథాలయాన్ని ఆనాడు 1960లో స్థానిక నాయకులు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ



గ్రంథాలయం ఎందుకు పూర్తినిచ్చిందని గ్రంథాలయాన్ని ఎట్టి పరిస్థితుల్లో తరలించేది లేదని ఆయన పేర్కొన్నారు. అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# శ్రీవాణి విద్యాలయానికి నూతన బస్సు అందజేసిన పూర్వ విద్యార్థి



## - పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి కంట్రోల్ ఎస్ డేటా సెంటర్,ఎం.డి.

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 31(నిజం చెపుతాం)భువనగిరి పట్టణంలోని స్థానిక విద్యానగర్ పరిధిలోని శ్రీవాణి విద్యాలయం ప్రైవేటు పాఠశాలలో శ్రీ పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి,కంట్రోల్ ఎస్ డాటా సెంటర్-మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఫౌండర్ గారైన వీరు గతంలో శ్రీవాణి విద్యాలయంనందు విద్యభ్యాసం పూర్తి చేసి ఉన్నత స్థాయికి వెళ్ళి కంట్రోల్ ఎస్,డాటా సెంటర్ సంస్థను ఏర్పాటు చేసుకొని లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పిస్తూ...చదువుకున్న పాఠశాలను మర్చిపోకూడదని మరియు తన జీవితానికి మైలురాయి పాఠశాల విద్య అని భావించి,ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం ఉచితంగా కొత్త బస్సు సౌకర్యం కల్పించాలనే ఒక గొప్ప సంకల్పంతో 24 లక్షల రూపాయల విలువగల నూతన బస్సుని శ్రీవాణి విద్యాలయానికి వారి తండ్రి గారైన పిన్నపురెడ్డి మోహన్ రెడ్డిచేతుల మీదుగా శ్రీవాణి విద్యా సమితి అధ్యక్షులు పులిమామిడి బాలకృష్ణారెడ్డికి అందజేశారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కొరకై వివేరా హోటల్స్,రిసార్ట్స్ అధినేత మరియు రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు,సద్ది వెంకట్ రెడ్డి ఒక లక్ష రూపాయలు అందజేశారు. ఇట్టి సమావేశంలో సి.టి.ఆర్.ఎల్.ఎస్ మరొక డైరెక్టర్



ఆర్.ఎస్. ప్రసాద్ పరిసరాల పరిశుభ్రత-పరిరక్షణ గురించి మరియు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.భవిష్యత్తులో కూడా ఈ పాఠశాల అభివృద్ధికై తమ వంతు సహకారం తప్పకుండా అందజేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...పాఠశాలలో అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యని అందిస్తూ... ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అదే విధంగా తమ సహకారం పాఠశాల అభివృద్ధికై ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.మా పాఠశాల అభివృద్ధి కొరకై విద్యార్థుల సౌకర్యార్థం నూతన బస్సుని అందజేసిన పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డికి,ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన సద్ది వెంకటరెడ్డికి శ్రీ వాణి పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమం అనంతరం దాతలకు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీవాణి విద్యాలయం హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం, ప్రిన్సిపాల్ పులుగం నరసింహారెడ్డి,ఆర్.ఎస్.ప్రసాదరావు డైరెక్టర్ - కంట్రోల్ ఎస్ డాటా సెంటర్,పాఠశాల కన్వీనర్,కో-శాధికారి శ్రీ బొక్క మాధవ రెడ్డి, మరియు పాఠశాల కరస్పాండెంట్ మంచికంటి వెంకటేశం,శ్రీవాణి విద్యా సమితి డైరెక్టర్లు కన్నయ్య,సోమిరెడ్డి,మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొనడం జరిగింది.

# చేతి వృత్తిదారుల సంక్షేమము లో ప్రభుత్వం నిర్లక్ష్యం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 31(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనే వెనుకబడిన చేతి వృత్తి దారుల సంక్షేమానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించకపోవడం వారికి ఉపాది అవకాశాలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు అన్నారు.గురువారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలో వృత్తిదారుల భవన్లో వృత్తిదారుల సమన్వయ కమిటీ సమావేశం దయ్యాల నరసింహ గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని జయరాములు మాట్లాడుతూ...తెలంగాణ సాధన పోరాటంలో వెనుకబడిన చేతి వృత్తి దారులంతా పెద్ద సంఖ్యలో ఉద్యమంలో పాల్గొని తెలంగాణ వస్తే తమ బతుకులు బాగుపడతాయని ఎంతో ఆశతో ఉన్నారని తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు గడిచిన వారి బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని గత పాలన చేసిన ప్రభుత్వమైన యిప్పుడు పాలన చేస్తున్న ప్రభుత్వాలు అయినా వృత్తిదారులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని వారి సంక్షేమాన్ని కానీ వారి ఉపాధి అవకాశాలు గాని వారి జీవితాలు మారాలనే ప్రయత్నాలు గానీ చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వృత్తిదారులంతా తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఐక్యంగా కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలపై ఆందోళన ఉధృతం చేయాల్సిన అవసరం ఉన్నదని దాని ద్వారానే వారి హక్కుల సాధించుకోవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారు మాటూరు బాలరాజు,చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు



వెంకట నర్సయ్య,కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాతరాజు దశరథ,ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్,వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు దుంప సుదర్శన్,వృత్తి సంఘాల నాయకులు గాజుల ఆంజనేయులు,బత్తిని భిక్షపతి,కొక్కొండ లింగయ్య,కొండే శ్రీశైలం,చేన్న రాజేష్,మద్దె పురం బాల నరసయ్య,మచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో అందరికీ సంక్షేమ పథకాలు

**- సర్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



సంస్థాన్ నారాయణపురం,సర్వేల్,జులై31,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురంమండల పరిధిలోనీ సర్వేల్ గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను సర్వేల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షబ్బీర్,కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం నాడు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని,రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నిరంతర ప్రక్రియని పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్,గ్రామశాఖ కోశాధికారి వీరమల్ల పెంటయ్య,గ్రామశాఖ ఉపాధ్యక్షులు సుక్క స్వామి,గ్రామశాఖ కార్యదర్శి రాజేష్ యాదవ్,కార్యదర్శులు బోయ నరసింహ,పగిళ్ల శీను,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్త శేఖర్ రెడ్డి,ఎల్లంకి చంద్రయ్య,వెనుముల శంకర్ రెడ్డి,బాజా అంజయ్య,రమేష్,జమాల్,రఘు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు మహేష్,గోపి,సాయి,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,పంచాయతీ కారోబార్ ఈశ్వర్,గ్రామ ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.ం

# 72వ డిఆర్యు సిసి మీటింగ్

**- డి గోపాల్ నారాయణ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 31 (నిజం చెపుతాం)తేదీ 31 7 2025 ఉదయం 11 గంటలకు రైల్వేనిలయం హైదరాబాద్ భవన్లో 72 వ డి ఆర్ యు సి సి మీటింగ్ సర్కిల్ డిఆర్ఎం లోకేష్ వైష్ణవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డి ఆర్ యు సి సి సభ్యులు డి. గోపాల్ నారాయణ పాల్గొని షాద్నగర్లో చెన్నై ఎగ్మోర్ రిజర్వేషన్ స్టాప్ చేయడం జరిగింది. ప్రస్తావించగా తిరిగి డి సి ఎం,షాద్ నగర్ లో రిజర్వేషన్ సిస్టమ్ ను కంటిన్యూ చేస్తాం అన్నారు.అలాగే మలక్పేట్ లో హండ్రై ఎక్స్ప్రెస్ స్టాపేజ్ ఇవ్వాలని రైల్వే మినిస్టర్ శ్రీ అశ్విని వైష్ణవి కి రిక్వెస్ట్ లెటర్ 19/7/25. నాడు కాచిగూడలో ఇవ్వడం ద్వారా అనుమతి ఇస్తామని తెలియజేశారు. నేడు ఈ మీటింగ్ లో ప్రస్తావించగా అనుమతి ఇస్తామని తెలిపారు తుంగభద్రలో కటింగ్ కోచ్ ను మార్పు చేస్తామని తెలియచేసారు త్వరగా దానికి వేస్తేబుల్ చూస్ ఇస్తామని తెలియజేయడం జరిగింది. అలాగే పరిశుభ్రత గురించి తెలియజేయగా దానికి సహకరిస్తామని చెప్పారు. అలాగే షాద్నగర్లో ఏ బి ఎస్ ఎస్ స్కీం కింద మినీ ఎయిర్పోర్ట్ గా స్టేషన్ ను అభివృది చేస్తున్న షాద్నగర్ స్టేషలో ట్రైన్లు అన్ని ఆపే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. శంషాబాద్ ఏబీ ఎస్ఎస్ స్కీం కింద వర్క్ స్పీడ్గా జరుగుతున్నందుకు రైల్వే డిఆర్ఎం కు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. సౌత్ సెంట్రల్ రైల్వే వారు 19/7/25 నాడు దిగ్విజయంగా ప్రారంభించినదుకు డిఆర్ఓ కి స్టాప్ కు డి ఆర్ సి సి సభ్యులందరూ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన సదస్సు






**- అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది ఎం.రఘు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 31 (నిజం చెపుతాం)వ్యవసాయదారులకు వ్యవసాయ ఉత్పత్తులైన విత్తనాలు, ఎరువులు క్రిమిసంహారక మందులు, నకిలీవి అమ్మడం సీడ్స్ యాక్ట్ 1966 చట్టరీత్యా నేరమని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది ఎం రఘు అన్నారు ఈ చట్ట ప్రకారం ఎవరైనా రైతులు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు ప్రభుత్వ గుర్తింపు పొందిన షాపుల మాత్రమే కొనుగోలు చేసి ఆ రసీదులను భద్రపరుచుకోగలరని ఇలా కొనుగోలు చేసిన విత్తనాలు ఉత్పత్తి పంట ఉత్పత్తిని ఇవ్వకపోతే కన్స్యూమర్ ఫోరం లో కేసు నమోదు చేసి తగిన నష్టపరిహారం పొందవచ్చు అని సూచించారు అలాగే నకిలీ విత్తనాలు అమ్మిన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, ఆదేశాలనుసారం చిన్న గుంటపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ అదేవిధంగా బాల్యవివాహాల చట్టం, రోడ్డు దాటుతున్నప్పుడు మాదాల గురైన వారు కోర్టు ద్వారా నష్టపరిహారం పొందవచ్చని తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీ అర్ యస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

ఏదుల మండలం రిపోర్టర్ జూలై 31 (నిజం చెపుతాం) ఏదుల మండలం,చెన్నారం గ్రామానికి చెందిన బి అర్ యస్ యువజన విభాగం నాయకులు వెంకట రమణ అనారోగ్య కారణంగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయం తెలుసుకొని నేడు ఆసుపత్రికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అలాగే మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మాజీ మంత్రి వెంట మాజీ ఎంపీటీసీ రాజు రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, మైనారిటీ నాయకులు మహమూద్ మల్లయ్య, గంగ రాముడు, బాలరాజు, వెంకటేష్ ,తదితరులు ఉన్నారు



# ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు

బోనకల్ జూలై 31 నిజం చెపుతాంబీ బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన లో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు గురువారం భూమిపూజ చేయడం జరిగింది. ఆయనమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుంది అని, వారి కళ్ళల్లో ఆ ఆనందం కనిపిస్తుంది అని రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు కోటరాంబాబు ,తెలియజేశారుఈ కార్యక్రమంలో టీ ఏ సి మెంబర్ ఉమ్మినేని కృష్ణ, గ్రామ అధ్యక్షుడు తాళ్లూరి రవి, చేబ్రోలు వెంకటేశ్వర్లు, బంధం



తిరుపతిరావు, బోయినపల్లి మురళి , మోదుగుల నాగేశ్వరరావు, తాళ్లూరి అహరోను, షేక్ కరీం, బూసిపోగు వెంకటి, రూప్లా నాయక్, చిలక శివ, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.......

# ఐ.టి.ఐ లో అత్యాధునిక కోర్సులు





**- శ్రీకాంత్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 31 (నిజం చెపుతాం)తెలంగాణ ముఖ్య మంత్రి వర్యులు ఏ. రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన తెలంగాణ రైసింగ్ 2047 విజన్ లో భాగంగా టాటా కంపెనీ వారి సయోజన్యం తో ఐ.టి.ఐ లను ఏ.టి.సి(అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్) లు గా అభివృద్ధి చేయడం జరిగింది. ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో క్రొత్తగా ప్రవేశ పెట్టిన ఆరు వృత్తి విద్య కోర్సుల అడ్మిషన్స్ రీత్యా పోస్టర్ ఆవిష్కరణ కై వనపర్తి శాసన సభ్యులు, తూడి మేఘా రెడ్డి ని నేడు గౌరవ పూర్వకంగా కలిసి ఈ సందర్భంగా ఐ.టి.ఐ ఏ.టి.సి యొక్క వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఎమ్మెల్యే కోర్స్ ల వివరాలు, ఏ.టి.సి. నిర్మాణ పనులను గూర్చి, అక్కడి కళాశాలలో గల అవసరాలను గూర్చి కళాశాల ప్రిన్సిపాల్ తో చర్చించడం జరిగింది. అందుకు ఎం.ఎల్.ఏ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ కే. రమేష్ బాబు, కళాశాల బృందం మరియు ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ , శేషాంక్ సాగర్ ,అనిల్ కుమార్ , ఎంజీ నబీల్ , కె శివ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోవాలి

**- టీడబ్ల్యూ జేఎఫ్ వనపర్తి పట్టణ కమిటీని అభినందించిన ఎమ్మెల్యే..**

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని సన్మానించిన టీడబ్ల్యూ జేఎఫ్ పట్టణ కమిటీ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 31 (నిజం చెపుతాం)టీడబ్ల్యూ జేఎఫ్ వనపర్తి పట్టణహొనూతన కమిటీ ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభినందించారు.హొహొవనపర్తి పట్టణ టీడబ్ల్యూ జేఎఫ్ నూతనహొకమిటీ సభ్యులు గురువారంహొహొఎమ్మెల్యే ను ఆయన నివాస గృహం దగ్గర మర్యాద పూర్వకంగా కలిశారు.హొఎమ్మెల్యే కు వనపర్తి పట్టణ అధ్యక్షుడు కడమంచి శేఖర్ ప్రధాన కార్యదర్శి దుప్పల్లి సురేష్హొపూల మొక్క అందజేసి శాలువ తోహొఘనంగాహొసన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జర్నలిస్టు లను ఉద్దేశించిహొమాట్లాడుతూహొప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకపోవా లన్నారు. రాజకీయ పార్టీల కు అతీతంగా ఉండిహొజర్నలిస్టు లు తమ వృత్తి ని కొనసాగించాలన్నారు.హొమంచి, చెడు ను గుర్తించి ప్రజలను మెల్కొపే వార్తలు రాయాలన్నారు. ఈ సమాజంలో ప్రధాన భూమిక పోషించేవి పత్రికలన్నారు.హొవిద్యా, వైద్యం, వ్యవసాయ, మహిళ సాధికారిత, ఉద్యోగ,ఉపాధి,శాస్త్ర సాంకేతిక రంగంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు కు పోతుందన్నారు. వనపర్తి నియోజకవర్గాన్నిహొఅన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు వెయ్యి కోట్ల నిధులు తీసుకరావడం జరిగిందన్నారు. అదే విధంగాహొహొన్ని పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని, ఒక ఐటీ టవర్ పనులకు టెండర్లు కావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రపంచానికి తెలియప రుచాల్సిన గురుతర బాధ్యత జర్నలిస్టు లపై ఉందన్నారు.హొజర్నలిస్టు లు అందరికి మార్గదర్శకులుగా ఉండాలని ఆయన కోరారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాదన్నారు. ప్రతి జర్నలిస్టు కు హెల్త్ కార్డ్ లు ఇప్పించ్చే విధంగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. అదే విధంగాహొ ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు వారదిగా ఉండి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు . అర్హులైన జర్నలిస్టు లకు ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలు మంజూరు చేయిస్తానన్నారు. పవిత్రమైన పత్రిక రంగాన కలంకం చేయకుండా జర్నలిస్టు లు మలుసుకోవాలన్నారు. జర్నలిస్టు లకు అన్ని వేళల్లో తాను అండగా ఉంటానని, అందుకు జర్నలిస్టు లు కూడా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఎత్తి పట్టి రాయాలన్నారు. టీడబ్ల్యూ జేఎఫ్ జర్నలిస్టు లందరికీ ఆయన హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.హొఈ సందర్భంగాహొవనపర్తి జిల్లా టీడబ్ల్యూ జేఎఫ్ అధ్యక్షులు అంబటి స్వామిహొజర్నలిస్టు ల సమస్యలు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకపోగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రెడ్డి, మహబూబ్ నగర్ టీడబ్ల్యూ జేఎఫ్ అధ్యక్షులు వాకిటి అశోక్హొజిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి,బంకల రవి, కోశాధికారి పవన్ కుమార్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి నిరంజన్ ,హుస్సేన్, జిల్లా సహాయ కార్యదర్శులు ,విష్ణువర్ధన్ సాగర్, బాలరాజు,హొప్రవీణ్ కుమార్, ప్రచార కార్యదర్శి సుజిత్, పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు ఎం.డి ముజీబ్ కార్యదర్శులు చాంద్ బాషా సిరిగిరి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందుతున్న ఏఎస్సై, రాంరెడ్డిని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ





**- పదవీ విరమణ పొందిన పోలీసుఅధికారి సేవలకు అభినందన**

**- సమాజాభివృద్ధిలో పాలు పంచుకుంటూ పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలని సూచన**

**- విశ్రాంత జీవితం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆనందంగా గడపాలి ఎస్పీ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 31 (నిజం చెపుతాం)జిల్లా పోలీసు శాఖలో దాదాపు 35 సంవత్సరాల పాటు సేవాలందించి వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీస్టేషన్లో విధులు నిర్వహిస్తూ నేడు పదవి విరమణ పొందుతున్న ఏఎస్ఐ ఆర్, రాంరెడ్డి దంపతులను గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించి ఏఎస్సై పోలీసుశాఖకు అందించిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఎదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలని చెప్పారు. పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలన్నారు.ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని,పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్,ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు.రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు.ఈ పదవీ విరమణ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి,జిల్లా పోలీసు కార్యాలయం ఏ ఓ, సునందన, కొత్తకోట సీఐ, రాంబాబు, రిజర్ ఇన్స్పెక్టర్లు, అప్పల నాయుడు, శ్రీనివాస్, పెద్దమందడి ఎస్సై, శివకుమార్,వనపర్తి రూరల్ ఎస్సై, జేలెందర్ రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, రామేశ్వర్ రెడ్డి,జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సదుర్ల బాల్ రామ్ ని పరామర్శించిన రావుల..



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 31 (నిజం చెపుతాం) ఆత్మబంధువుకు రావుల ఆత్మీయ పలకరింపు రావుల పలకరింపుతో భావోద్వేగంతో పులకించిన సధుర్ల బాల్ రామ్. సమాజములో నైతిక విలువలు,మానవ సంబంధాలు కరువైతున్న ఈరోజులలో విద్యార్థి దశలో ఉన్ననాటి పరిచయం తాను రాజకీయాలలో అడుగుపెట్టినప్పుడు ఏమి ఆశించకుండా తన గెలుపుకు సహకరించిన సదుర్ల. బాల్ రామ్ నాయి ని గుర్తుపెట్టుకొని రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరమార్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రావుల ఇంటికి రావడంతో భావోద్వేగానికి గురైన బాల్ రామ్ ఉబ్బితబ్బిబై ఆనంద బాష్పాలతో ఆత్మీయ ఆలింగనం చూసుకొని మురిసిపోయారు.రావుల చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు బాల్ రామ్ ఉన్నత వ్యక్తిత్వం కలిగిన నాయకుడు అని అతనిని మంచిగా చూసుకోవాలని సూచిస్తూ అండగా ఉంటానని కొంత నగదు సహాయం చేశారు.రావుల వెంట నందిమల్ల.అశోక్,జాత్రు నాయక్,నందిమల్ల. రమేష్,ఎం.డి. గౌస్ బాలు నాయుడు ఉన్నారు...

# ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచన..




ఎన్టీఆర్ జిల్లా బ్యూరో/నందిగామ, జూలై 31, 2025 (నిజం చెప్పుతాం న్యూస్)రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నది పరివాహక తీర ప్రాంతాలలో నివసిస్తున్న గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల కోసం బయటకు వెళ్లేటప్పుడు చెట్ల కింద ఆగకుండా జాగ్రత్త వహించాలని పశువులను సురక్షితంగా చూసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలియజేశారు, గురువారం నాడు తన కార్యాలయంలో జరిగిన ఒక ప్రకటనలో ఆమె ఈ విషయాలను వెల్లడించారు,వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు చేపల వేటకు ఎవరూ వెళ్లవద్దని ఆమె సూచించారు, అధికారులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు సకాలంలో సమాచారం అందించి, వారిని అప్రమత్తం చేయాలని ఆమె కోరారు ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం వర్షాల వల్ల ఏర్పడే ప్రమాదాలను నివారించేందుకు అందరూ జాగ్రత్తగా ఉండాలి అని శ్రీమతి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.ఇటీవల భారత వాతావరణ శాఖ (%×వీణ%) జారీ చేసిన హెచ్చరికల ప్రకారం, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

# . నందిగామ నియోజకవర్గంలో మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి బెల్ట్ దందా..

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో/నందిగామది:31-7-2025( నిజం చెబుతాం న్యూస్ )చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామంలో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని బారీ గా మద్యం స్టాక్ పెట్టి అక్రమ మద్యం బెల్ట్ షాపులకు ఆటోలలో పబ్లిక్ గా సరఫరా చేస్తున్నా సోద్యం చూస్తున్న నందిగామ ఎక్సైజ్ అధికారులుగ్రామ గ్రామాన ఏరులై పారుతున్న మద్యం మామూళ్ల మత్తులో నందిగామ ఎక్సైజ్ అధికారులు లైసెన్స్ షాపుల యజమానులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్ రూములు ఏర్పాటు చేసి అక్రమ మద్యం వ్యాపారం చేస్తుంటే నందిగామ ఎక్సైజ్ అధికారులు రోజువారీ విజిట్ కి వెల్లితే ఆ సిట్టింగ్ రూములు కనిపిస్తే ఆ షాపు లైసెన్స్ రద్దు చేయాలని నిబంధనలు ఉన్నా మద్యం సిండికేట్ కి నందిగామ ఎక్సైజ్ అధికారులు జీ హుజూర్ అంటున్నారుచేతులెత్తేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు జిల్లా అధికారులు ప్రభుత్వ పెద్దలు దృష్టి పెట్టాలి కోరుకుంటూ న్నాము.

# పంటల బీమా చెల్లించకుండా రైతులను మోసం చేసిన రైతు ద్రోహి జగన్మోహన్ రెడ్డి

**- మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉ మామహేశ్వరరావు....**




ఎన్టీఆర్ జిల్లా బ్యూరోవిజయవాడ జులై 31-2025 (నిజం చెపుతాము న్యూస్)జగన్ పాలనలో మూడేళ్ల పాటు పంటల బీమా ప్రీమియం చెల్లించకుండా రైతుల్ని దారుణంగా మోసం చేశాడు. జగన్ రెడ్డి దుర్మార్గం తో రైతులు తీవ్రంగా నష్టపోయారు మూడేళ్ల పాటు రాష్ట్రవాటా ఎగ్గొట్టి 3,138 కోట్ల భీమా క్లేమ్లు పెండింగు లో పెట్టి రైతులకు అన్యాయం చేసాడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రైతుల భీమా ప్రీమియం చెల్లించడంతోపాటు అన్నదాత సుఖీభవ అందిస్తోందని దేవినేని ఉమా అన్నారు.

# ధరణినీ అడ్డం పెట్టుకొని గత పాలకులు భూ కబ్జాలకు పాల్పడ్డారు..

**- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 31 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రజల కలలు, ఆశయాలను నెరవేర్చుతారనే నమ్మకంతో గత పాలకులకు ప్రజలు ఓట్లు వేసి అవకాశం ఇస్తే 10 సంవత్సరాల్లో వాళ్లే లబ్ధి పొందారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎమ్మెల్యే మేఘారెడ్డి విమర్శించారు.10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక పెళ్లి అయిన వారి పేర్లు, పిల్లల పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పించకపోవడంతో లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు.గత పాలకులు వాళ్లకు లాభం ఉన్న పనులు మాత్రమే చేశారని ప్రజలకు లాభం చేకూర్చే ఏ ఒక్క పని చేయలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారుఅందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు.ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళల ద్వారా ఉచితంగా 200 కోట్ల ప్రయాణాలు జరిగాయని, ఇందుకు ఆర్టీసీ కి రూ. 6630 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రెండు పథకాల్లో కొంత సాంకేతిక సమస్య వల్ల కొంతమంది లబ్ధి చేకూరడం లేదని త్వరలోనే సమస్యను పరిష్కరించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు ఇందిరమ్మ పథకం పార్టీలకతీతంగా పారదర్శకంగా అర్హులైన వారికి మాత్రమే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ళు మంజూరు చేసి ఒక్కో ఇంటికి రూ. 5.00 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు.ఇల్లు లేనివారికి రెండవ దఫా మళ్ళీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోని మహిళలకు 360 కోట్లు వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగింది. రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు.రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాలను రైతు రుణమాఫీ ద్వారా రాష్ట్రంలోని 26 లక్షల రైతుల రుణాలు మాఫీ చేయడం జరిగిందన్నారు.రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో 37,962 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.ప్రజలు ఆరోగ్యం ఉండాలని ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ చేసి ఆర్డినెన్స్ చేయడంజరిగిందన్నారు. కులగబన చేసి బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఆర్డినెన్స్ పాస్ చేసి గవర్నర్ కు పంపడం జరిగిందన్నారు.అదేవిధంగా బి.సి రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం అడ్డంకులు సృష్టించి ఆమోదం తెల్పడం లేదన్నారు. దీనికొరకు త్వరలో డిల్లి వెళ్ళి కేంద్ర మంత్రులతో మాట్లాడి ఇప్పిస్తామని ఒప్పుకుంటే జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తామని చెప్పారు.ధరణినీ అడ్డం పెట్టుకొని గత పాలకులు భూ కబ్జాలకు పాల్పడ్డారని, భూభారతి చట్టం ద్వారా వాటినీ తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.తనకు సంపాదన పై ఆసక్తి లేదని, కొండలు తవ్వుకొని, భూములు కబ్జా చేసుకొని సంపాయించుకోవాలి అనే దురాలోచన అసలే లేదని తాను ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలియజేశారు.రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డు రానివారు ఉంటే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాలకు కలిపి 3500 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, తాహసిల్దార్లు పాండు, లక్ష్మీ, మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ రఘు, మాజీ ఎంపీపీ సత్యశీల రెడ్డి, పందెం సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు,రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వీపనగండ్ల పోలీస్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 31 (నిజం చెపుతాం) గురువారం రోజు వనపర్తి జిల్లా పరిధిలోని వీపనగండ్ల పోలీస్టేషన్ " వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను వీపనగండ్ల ఎస్సై రాణి ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్టేషన్కు వచ్చి బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగ న్యాయం చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. పోలీస్టేషన్ రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మహిళల పట్ల వారి ఫిర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మహిళా ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా సున్నితమైన అంశాలను జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఉండాలని సూచించారు. మహిళల పట్ల ప్రత్యేకంగా ఎలాంటి భార్యాభర్తల సమస్యలు ఉన్న వారిని పరిష్కరించే దిశగా బాధితులకు న్యాయం చేసే దిశగా తగు చర్యలను చేపట్టాలన్నారు. త్వరలో రానున్న ఎన్నికలకు ప్రతి ఒక్కరు పూర్తి సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో వార్డుకు పోలీసు అధికారిని కేటాయించి విపియో విధానాన్ని అమలు చేయాలన్నారు. ముఖ్యంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా గస్తీ నిర్వహించాలన్నారు.పోలీస్టేషన్లో ఉన్న బ్లూ కోర్ట్, డయల్ 112 , స్టేషన్ రైటర్స్, సెక్షన్ ఇంచార్జ్, పెట్రో కార్, రిసెప్షన్ లాంటి వర్టికల్స్ను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. వీపనగండ్ల మండలంలో గంజాయి, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు. రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన సమయంలో దర్యాప్తు చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేసినప్పుడు బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వీపనగండ్ల ఎస్సై, రాణి, డిసిఆర్బి ఎస్సై, మంజునాథ్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 31 (నిజం చెపుతాం)గురువారం కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో అదన కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో వర్షాల కారణంగా ప్రజలకు సమస్యలు తలెత్తే పెద్దపెద్ద నాళాలు డ్రైనేజీలు గుర్తించాలని, వాటిని బాగు చేయించేందుకు ప్రణాళికలతో నివేదిక పంపాలని ఆదేశించారు. మరీ ముఖ్యంగా జనావాసాలకు ఇబ్బందులు కలిగించే పెద్ద పెద్ద డ్రైనేజీలకు సంబంధించిన జాబితా సిద్ధం చేసి బాగు చేయించే ప్రణాళికలు చేయాలన్నారు.ఆగస్టు నెలలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అన్ని మున్సిపాలిటీలలో ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. వనపర్తి మున్సిపాలిటీలో మూడు ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాల విషయంలో ఎప్పటికప్పుడు అత్యవసర సమయాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలనీలలో ఏవైనా రోడ్లు దెబ్బతిని ప్రమాదకరంగా ఉంటే ఆయా గుంతలను వేగంగా పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజలకు సరఫరా చేసే తాగునీటిలో క్లోరిన్ లెవెల్స్ ఎప్పటికప్పుడు చెక్ చేయాలని సూచించారు. తాగునీటిని సరఫరా చేసే ట్యాంకులను కూడా క్లీనింగ్ చేయాలని సూచించారు. వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు చేపట్టి కాలనీలలో పరిశుభ్ర వాతావరణంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు సౌకర్యం కలిగించేలా ఉన్న ఓపెన్ ప్లాట్లకు సంబంధించి యజమానులు తమ ప్లాట్లను శుభ్రంగా ఉంచుకునేలా వారికి తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక వీధి కుక్కలను కట్టడి చేసేందుకు చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులకు మాత్రమే అప్రూవల్ ఇవ్వాలని, అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినట్లు తెలిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇక మున్సిపాలిటీలలో ఫ్లెక్సీ లకు సంబంధించి విచ్చలవిడిగా కడుతున్నారని, వీటిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఫ్లెక్సీలు కట్టిన తర్వాత ఒకటి రెండు రోజుల్లో వాటిని తొలగించాలని సూచించారు. అనుమతి లేని ప్రదేశాలలో ప్రజలకు సౌకర్యం కలిగించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై జరిమానా విధించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంపై ఫ్లెక్సీ దుకాణం యజమానులతో పాటు కట్టే వారికి కూడా సమావేశం నిర్వహించి తగు సూచనలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, గణేష్, శశి ధర్, ఇతర మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిసివై ఏర్పాటు నిర్ణయం హర్షణీయం-బిసివై నేత బర్ల శ్రీనివాస్ యాదవ్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూలై 31..నిజం చెపుతాం న్యూస్... తెలంగాణ రాష్ట్రంలో భారత చైతన్య యువజన పార్టీ(బీసీవై) ఏర్పాటు నిర్ణయం హర్షణీయమని రామచంద్రపురం బీసీవై ఇంచార్జ్,ఆంధ్రప్రదేశ్ శ్రీకృష్ణా యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బీసీ,ఎస్సీ, ఎస్టీ వర్గాల జనాభా అత్యధిక శాతం ఉన్నప్పటికీ, రాజ్యాధికారం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బిసివై అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ నాయకత్వం బలపరచాలని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార మార్పిడి రెండు సామాజిక వర్గాల మధ్య మాత్రమే కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు గమనించి ఆ ధోరణికి ఇకనైనా స్వస్తి పలకాలన్నారు.



# అమరావతి నుండి బాపట్ల జిల్లా కేంద్రం వరకు జాతీయ రహదారి నిర్మాణం కొరకు కేంద్ర మంత్రిని కలిసిన బాపట్ల ఎంపీ

బాపట్ల( నిజం చెపుతాం) లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ , కేంద్ర రోడ్డు రవాణా మరియు హైవే శాఖ మంత్రి వర్యులు నితిన్ జైరాం గడ్కరీ తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరావతి నుండి బాపట్ల పార్లమెంటు ప్రధాన కేంద్రం బాపట్ల పట్టణం వరకు ఉన్న రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని, %చీఎ%216 4లైన్ మరియు గుంటూరు – నిజాంపట్నం పోర్ట్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు వేగవంతం అయ్యేలాగా చూడాలని వినతిపత్రం సమర్పించారు.కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాలన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.



# కిరణ్ కంటి ఆసుపత్రిని సందర్శించిన ఆత్మీయ ఫౌండేషన్

**- పద్మశ్రీ సంకురాత్రి చంద్రశేఖర్.**

**- సంకురాత్రి ఫౌండేషన్ కు రెండు లక్షల విరాళం అందజేసిన ఆత్మీయ ఫౌండేషన్.**



కాకినాడ, జూలై 31 (నిజం ప్రతినిధి): స్థానిక పెనుమర్తి గ్రామం లో జరిగిన కార్యక్రమంలో యూఎస్ఏ'కి చెందిన ప్రవాస భారతీయులు ఆత్మీయ.యు ఎస్ ఏ ఆర్గనైజషన్ ద్వారా మా సంస్థ సంకురాత్రి ఫౌండేషన్ కు మహిళా విద్యార్థుల చదువుకై చెక్కు అందజేసిన వారి సహాయాన్ని మరువలేను అని కిరణ్ కంటి ఆసుపత్రి సంకురాత్రి ఫౌండేషన్ అధినేత పద్మశ్రీ సంకురాత్రి చంద్రశేఖర్ అన్నారు. స్థానిక కాకినాడ రూరల్ మండలం పెనుమర్తి గ్రామంలో ఉన్న కిరణ్ కంటి ఆసుపత్రి ఆవరణలో యుఎస్ఏ కి చెందిన ఆత్మీయ ఆర్గనైజషన్ అక్కడ ఉన్న మహిళా విద్యార్థుల శారద విద్యానికేతన్ని సందర్శించి పిల్లల బంగారు భవిష్యత్తుకు రోబోటిక్ క్లాసుల పై వారికి అవగాహన కల్పించి, అనంతరం పిల్లలు రోబోటిక్ లో రాణించాలని ఆత్మీయ యు.ఎస్.ఎ ఆర్గనైజషన్ ద్వారా రెండు లక్షల రూపాయలు చెక్, అదనంగా రెండు వేల డాలర్లు కిరణ్ కంటి ఆసుపత్రి అధినేత సంకురాత్రి చంద్రశేఖర్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ ఫౌండేషన్ వారు మాట్లాడుతూ మాకు చాలా ఎంతో ఆనందంగా ఉందని సంకురాత్రి ఫౌండేషన్ ద్వారా చంద్రశేఖర్ వారు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుపేదలకు వేల మందికి ఉచితంగా కంటి వైద్యం, అలాగే పేద విద్యార్థినులకు శారద విద్యానికేతన్ ద్వారా ఉచిత విద్య అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఆత్మీయ యు ఎస్ ఏ ఆర్గనైజషన్ వారి అధ్వర్యంలోఆత్మీయ బడ్స్ ప్రోగ్రాం తరుపున గర్ల్స్ స్కౌట్ అఫ్ న్యూ జెర్సీ రేప్రేసేంట్ ఆశ్రిత నైనాల ఫండ్ సేఖరణ ద్వారా రెండువేలు డాలర్స్ విలువైన రోబోట్ ఎక్విప్మెంట్ శారదా విద్యానికేతన్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు నైనాల ఆశ్రిత, నైనాల చాతుర్య, అర్యేహి చిక్కాల, నైనాల వెంకట్, నైనాల బిందు,చిక్కాల ఆనంద్,విజయ రామిశెట్టి ఓంప్రకాష్ నక్కా, వెంకట్ ఎరుబండి, మరియు డాక్టర్ చిక్కాల పోతురాజు, సానా సతీష్ కుమార్ ఈ కార్యక్రమానికి కావలసిన సహకారం అందించారు.

# కాకినాడ రూరల్ ఎంఈవో బాధ్యతలు చేపట్టిన తుమ్మల రంగారావు...

**- 29 సంవత్సరాలుగా క్రీడారంగంలో ఎంతో మంది యువతకు స్ఫూర్తి తుమ్మల...**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజాం బ్యూరో ( రామరాజు) జూలై 31 : – కాకినాడ రూరల్ మండల విద్యాశాఖ అధికారిగా జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న తుమ్మల వెంకట సత్య రంగారావు గురువారం ఉదయం కాకినాడ రూరల్ మండల ఎంఈఓ గా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, పుష్పగుచ్చెం, సాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. 29 సంవత్సరాలుగా క్రీడారంగంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎన్నో సేవలు అందించి ఎంతో మంది యువతకు స్ఫూర్తిప్రదాయకంగా నిలిచి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిగా ఏడు సంవత్సరాల పాటు సేవలందించారన్నారు. తుమ్మల, సౌమ్యుడుగా తోటి ఉపాధ్యాయులు, ఉన్నత స్థాయి అధికారులు అందరితోను ఆప్యాయంగా పలకరిస్తూ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ తనకంటూ ప్రత్యేకతను తుమ్మల రంగారావు సంపాదించుకున్నారని,అలాంటి వ్యక్తి మండల విద్యాశాఖ అధికారిగా రావడం పట్ల మండలంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

# బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సమక్షంలో పి.ఏ. సి.ఎస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తాతా హరిచంద్ర ప్రసాద్

బాపట్ల( నిజం చెపుతాం )తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తాతా జయప్రకాష్ నారాయణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ తాతా హరిశ్చంద్ర ప్రసాద్ ఈస్ట్ బాపట్ల %ళూూజూ% చైర్మన్గా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ,మరింత ఉన్నత శిఖరాలకు వెళ్లాలని మాట్లాడిన బాపట్ల ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ రాజు. హరిచంద్ర ప్రసాద్ నాయకత్వంలో %ళూూజూ% పరిధిలోని గ్రామల రైతుల అభివృద్ధి కొరకు పాటుపడాలని,అలాగే సొసైటీ అభివృద్ధి చేయాలని ఆయన కోరడం జరిగింది . రైతే దేశానికి వెన్నెముకని,అలాంటి రైతుల కొరకు,వారి అభ్యున్నతి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాపట్ల ఎమ్మెల్యే కోరారు. అలాగే తాతా హరిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో చైర్మన్ గా అవకాశం కల్పించిన నరేంద్ర వర్మ రాజు, రైతులకు మంచి పేరు తెస్తానని, సొసైటీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా టిడిపి అధ్యక్షులు, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ సాంబిరెడ్డి గారు, జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పమిడి భాస్కరరావు, కర్పూరపు రామారావు,బాపట్ల టౌన్ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, బాపట్ల మండల అధ్యక్షుడు ముక్కామల శివ గారు , ప్రల్లపోలు శంకర్,అల్లం గోపి, ఆంద్రేయ, చెన్నుపాటి హైమావతి, కూచిపూడి ఝాన్సీ రాణి, నజ్మా, మస్తాన్ బి, రమాదేవి తదితర కూటమి నాయకులు మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉద్ధం సింగ్ జయంతి వేడుకలు

**నా- మన భారతీయులందరూ గర్వించదగ్గ దేశభక్తుడు ఉద్ధం సింగ్-డా.అడ్డాల.**



కాకినాడ, జూలై 31 (నిజం ప్రతినిధి):స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ శాఖ, నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్( ఎం ఎన్ ఓ)సంయుక్త ఆధ్వర్యంలో ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలలఅకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశార ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తీవ్రవాద స్వాతంత్ర్య సేనానిగాహొ ప్రసిద్ధి పొందిన గొప్ప దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు నంధర్భంగా ఉద్దమ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.డాక్టర్ బి ఇ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ ఉధమ్ సింగ్ గదర్ పార్టీకి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడని,జలియన్‌వాలాబాగ్ మారణకాండకు ప్రతీకారంగా లండన్‌లో మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ ఓ డయ్యర్ ను చంపిన దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ మన భారతీయులందరికీ గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు మరియు కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ జలియన్వాలాబాగ్ దురాకాండ సూత్రధారి జనరల్ ఓ డయ్యర్ ను చంపి దేశభక్తిని చాటుకున్న విప్లవ వీరుడు, జాతి గర్వించదగ్గ దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ అని అన్నారు. మనకి జన్మనిచ్చిన తల్లిదండ్రులు,మనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు,మనకు అన్నం పెట్టే రైతు, మన దేశానికి సరిహద్దుల లో ప్రాణాలు పణంగా పెట్టే జవానులే మనకు నిజమైన హీరోలని అన్నారుయువత గుండెల నిండా దేశభక్తి కలిగి ఉండాలని, స్వాతంత్ర సమరయోధులను స్మరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డా.అడ్డాల అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో డా హర్ష వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మీయ యు ఎస్ ఏ ఆర్గనైజషన్ సహకారం మరువలేను: పద్మశ్రీ సంకురాత్రి చంద్రశేఖర్...

**- కిరణ్ కంటి ఆసుపత్రిని సందర్శించిన ఆత్మీయ ఫౌండేషన్...**

**- సంకురాత్రి ఫౌండేషన్ కు రెండు లక్షల విరాళం అందజేసిన ఆత్మీయ ఫౌండేషన్...**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జులై 31: యూఎస్ఏ'కి చెందిన ప్రవాస భారతీయులు ఆత్మీయ.యు ఎస్ ఏ ఆర్గనైజషన్ ద్వారా మా సంస్థ సంకురాత్రి ఫౌండేషన్ కు మహిళా విద్యార్థుల చదువుకై చెక్కు అందజేసిన వారి సహాయాన్ని మరువలేను అని కిరణ్ కంటి ఆసుపత్రి సంకురాత్రి ఫౌండేషన్ అధినేత పద్మశ్రీ సంకురాత్రి చంద్రశేఖర్ అన్నారు. స్థానిక కాకినాడ రూరల్ మండలం పెనుమర్తి గ్రామంలో ఉన్న కిరణ్ కంటి ఆసుపత్రి ఆవరణలో యుఎస్ఏ కి చెందిన ఆత్మీయ ఆర్గనైజషన్ అక్కడ ఉన్న మహిళా విద్యార్థుల శారద విద్యానికేతన్ని సందర్శించి పిల్లల బంగారు భవిష్యత్తుకు రోబోటిక్ క్లాసుల పై వారికి అవగాహన కల్పించి, అనంతరం పిల్లలు రోబోటిక్ లో రాణించాలని ఆత్మీయ.%ఖూూ% ఆర్గనైజషన్ ద్వారా రెండు లక్షల రూపాయలు చెక్, అదనంగా రెండు వేల డాలర్లు కిరణ్ కంటి ఆసుపత్రి అధినేత సంకురాత్రి చంద్రశేఖర్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ ఫౌండేషన్ వారు మాట్లాడుతూ మాకు చాలా ఎంతో ఆనందంగా ఉందని సంకురాత్రి ఫౌండేషన్ ద్వారా చంద్రశేఖర్ వారు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుపేదలకు వేల మందికి ఉచితంగా కంటి వైద్యం, అలాగే పేద విద్యార్థినులకు శారద విద్యానికేతన్ ద్వారా ఉచిత విద్య అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఆత్మీయ యు ఎస్ ఏ ఆర్గనైజషన్ వారి అధ్వర్యంలోఆత్మీయ బడ్స్ ప్రోగ్రాం తరుపున గర్ల్స్ స్కౌట్ అఫ్ న్యూ జెర్సీ రేప్రేసేంట్ ఆశ్రిత నైనాల ఫండ్ సేఖరణ ద్వారా రెండువేలు డాలర్స్ విలువైన రోబోట్ ఎక్విప్మెంట్ శారదా విద్యానికేతన్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు నైనాల ఆశ్రిత, నైనాల చాతుర్య, అర్యేహి చిక్కాల, నైనాల వెంకట్, నైనాల బిందు,చిక్కాల ఆనంద్,విజయ రామిశెట్టి ఓంప్రకాష్ నక్కా, వెంకట్ ఎరుబండి, మరియు డాక్టర్ చిక్కాల పోతురాజు, సానా సతీష్ కుమార్ ఈ కార్యక్రమానికి కావలసిన సహకారం అందించారు.

# లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు

**- ఆర్డీవో ఎస్. మల్లి బాబు.**



కాకినాడ, జూలై 31 (నిజం ప్రతినిధి):గురువారం కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్‌డీవో ఎస్. మల్లిబాబు అధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం ఆర్.డి.వో శ్రీ. మల్లి బాబు ఆధ్వర్యంలో డి.ఐ.ఒ డా. కె.వి. సుబ్బ రాజు మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. ఆల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పై గ్రామస్థాయి ఆర్గనైజేషన్స్( వివో మీటింగ్స్) మరియు గ్రామస్థాయి సమైక్య గ్రూపుల నందు క్షేత్రస్థాయిలోని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య, అంగన్వాడి కార్యకర్తలు మరియు సూపర్వైజర్లు ద్వారా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఐసిడిఎస్ సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న డాక్టర్స్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పీసీపీఎన్‌డీటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కాన్ సెంటర్ ను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 117స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.జూలై నెలలో 9 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 24 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సంయుక్తగా గర్భిణీ స్త్రీ గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. జిల్లా లో చట్ట వ్యతిరేకం గా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ కేంద్రాల సమ చారము లేక నమోదు కానీ స్కానింగ్ కేంద్రాలు మరియు అర్హత లేని వైద్యులు వివరములు ఈ దిగువ టోల్ ఫ్రీ నెంబర్ (1800 425 3365 ) మరియు వాట్సాప్ నెంబర్ 9494113365 కు తెలియ చేయవలసిందిగా కొరడమైనది. ఈ కార్యక్రమములో జీజీహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సి.హెచ్ ప్రియాంక , వన్ టౌన్.ఎస్.ఐ , సిహెచ్.సిహెచ్. కుమార్ డి.పి.ఆర్.ఒ.నరేష్, సి.హెచ్.సి పిఠాపురం పీడియాట్రీషన్ డా.ఎం.కీర్తి ప్రియ, ఎన్ జీఓ కె.సింహాద్రి ,ఎన్ జీఓ వర లక్ష్మి,గోవింద్ హెల్త్ అసిస్టెంట్, ఎల్.శృతి మోనిటరింగ్ కాన్సల్ టెంట్ మరియు ఇతర సిబ్బంది ఇతర పాల్గొన్నారు.

# ప్రజల ఆశలను నేరవేరుస్తున్న "చంద్రబాబు" ప్రభుత్వం..

**- 459 కొత్త స్పౌజ్ పెన్షన్లు మంజూరు**
**- కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జులై 31:-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముందుండి ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొస్తోందని, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 459 నూతన స్పౌజ్ పెన్షన్లు మంజూరు అయ్యాయని కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు తెలిపారు. నియోజక వర్గంలో పలు గ్రామాల్లో పర్యటించిన కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు ఆయా గ్రామాల నాయకులకు పెన్షన్ మంజూరు అయిన లబ్ధిదారుల వివరాలను అందించి ఆగస్టు 1 న పింఛన్ పంపిణీ లో పాల్గొనాలని సన్నద్ధం చేశారు. ఈ సందర్భంగా "పిల్లి" దంపతులు మాట్లాడుతూ...ముందస్తుగా వివిధ రకాల పెన్షన్ లకు సంబంధించి తమ కార్యకర్తల ద్వారా అర్హులైన వారి నుండి నియోజక వర్గం లో ప్రతీ గ్రామం నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. వాటన్నిటిని గ్రామంలో ముఖ్య నాయకులు ద్వారా ఆయా గ్రామాల సచివాలయాల్లో దరఖాస్తు చేయించడం జరిగిందన్నారు.అందులో భాగంగా నియోజక వర్గంలో కరప మండలంలో 184,రూరల్ లో 275 మందికి ఎన్టీఆర్ భరోసా స్పౌజ్ పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు. స్పౌజ్ పెన్షన్లు నిమిత్తం ఒక్కో లబ్ధిదారుకి రూ.4000 లు చొప్పున నియోజక వర్గం లో రూ.18,36,000 లు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేస్తుందన్నారు. వీటిని ఆగస్టు 1న లబ్దదారులకు అందించనున్నారన్నారు.ప్రభుత్వం ప్రజల పట్ల నిబద్ధతతో ముందుకు సాగుతోందని ఈ స్పౌజ్ పెన్షన్లు అందుబాటులోకి రావడంతో, ఎన్నో వితంతు కుటుంబాలకు గౌరవజనకమైన జీవితం సాధ్యమవుతోందని ..గత పాలనలో పెన్షన్ పొందాల్సిన అనేక మంది వితంతువులు అవిశ్రాంతంగా ప్రభుత్వ కార్యాలయాలు అలసిపోయారని ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం అటువంటి బాధితుల పట్ల సానుభూతితో స్పందించి, వారికి న్యాయం చేయడంలో ముందుండి పనిచేస్తోందని ప్రతి ఒక్క అర్హుడి జీవితంలో భరోసా కలిగించేలా ఈ పింఛన్ లాంటి సంక్షేమ పథకాలు ఎంతో కీలకంగా మారాయన్నారు.

# ఎం.ఎస్.ఎన్ చారిటీస్ కార్యనిర్వహణాధికారిగా బళ్ళ నీలకంఠం బాధ్యతల స్వీకరణ



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూలై 31 :-సేవా దృక్పథంతో పనిచేస్తున్న జగన్నాథపురంలోని ప్రసిద్ధ సేవాసంస్థ ఎం.ఎస్.ఎన్ చారిటీస్ కు కొత్త కార్యనిర్వహణాధికారిగా బళ్ళ నీలకంఠం గురువారం విధుల్లో చేరారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ, విజయవాడ కమీషనర్ ఆదేశాల మేరకు ఆయన ఈ బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం సామర్లకోట శ్రీ కుమారరామ భీమేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉన్న నీలకంఠం, సుదీర్ఘ అనుభవంతో, నిబద్ధతతో దేవాదాయ రంగంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహించారు. ఇప్పుడు ఎం.ఎస్.ఎన్ చారిటీస్ కు అదనపు అధికారిగా బళ్ళ నీలకంఠం సేవలందించనున్న విద్య, సేవా, సాంస్కృతిక రంగాలలో సంస్థ విశేష అభివృద్ధికి సంకల్పబద్ధంగా పనిచేస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "ఎం.ఎస్.ఎన్ సంస్థ , మరియు విద్యా సంస్థల లో నాణ్యతైన విద్య అందించడం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, సంస్థ ఆదర్శాల పరిరక్షణకు కృషి చేస్తాను. సాంకేతికతతో ముందడుగు వేస్తూ, సేవా దృక్పథంతో ప్రతి నిర్ణయాన్ని తీసుకుంటాను," అని చెప్పారు.బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి సంస్థలో ప్రస్తుత కార్యనిర్వహణాధికారి కె. విజయలక్ష్మి, సూపరింటెండెంట్ జె. సోమరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి. ఉషారాణి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్. సుబ్రహ్మణ్యం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, జూనియర్ కళాశాల సిబ్బంది తదితరులు హాజరై, ఆయనకు హార్దిక స్వాగతం తెలిపారు. సంస్థ శ్రేయోభిలాషులు, సిబ్బంది వారికి అభినందనలు తెలిపారు

# సంక్షేమ హాస్టల్ లో అధికారులు బస(నిద్ర)చేయాలి

### సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలి.



కాకినాడ, జూలై 31 (నిజం ప్రతినిధి)భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపుమేరకు సంక్షేమ హాస్టల్లో బస(నిద్ర )కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు, సంక్షేమ హాస్టల్ జిల్లా బాధ్యులు కె.సిద్దు సంయుక్తంగా మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు మౌలిక సౌకర్యాలు లేక బిక్కు బిక్కుమంటూ హాస్టల్లో ఉంటున్నారని పట్టించుకోవాల్సిన ప్రభుత్వాలు అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువుకి నిలయం గా ఉన్న సంక్షేమ హాస్టల్లో నేడు శిధిలవ్యవస్థకు దిగజారే అని అన్నారు. సంక్షేమ హాస్టల్లో ఉంటున్నటువంటి విద్యార్థులకు నెలకు 1600 రూపాయలు ఇచ్చి మూడు పూటలా టిఫిన్, భోజనం చేయాలి అంటే ఏ విధంగా ఉంటారని విమర్శించారు. రోజుకి సుమారు 50 రూపాయలతో విద్యార్థులు ఏ విధంగా జీవించగలరని ప్రశ్నించారు.తక్షణమే మెస్ చార్జీలు 3000 రుపాయలు పెంచాలి అని డిమాండ్ చేశారు.మౌలిక సౌకర్యాలు అయినటువంటి రక్షిత మంచినీరు, మరుగుదొడ్లు, శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పూర్తి స్థాయిలో కుక్, కుమాటి, వాచ్ మెన్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సంక్షేమ హాస్టల్లో నెలకొకసారి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ కు నెలకు ఒకసారైనా జిల్లా మండల స్థాయి అధికారులు సంక్షేమ హాస్టల్లో రాష్ట్ర విద్యాలతో కలిసి ఉండి వాళ్ళ సమస్యలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు లొవరాజు, జయ రాం, కరుణ్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి



తొర్రూరు జూలై31 (నిజం చెప్పుతాం) ఆగస్టు 10న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచరికాన్ని ఎదిరించి స్వేచ్ఛ కోసం గోల్కొండ ను ఆక్రమించి ఉద్యమించిన మహానీయుడు ప్రజలకు స్వేచ్ఛ కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ అని అన్నారు. జై గౌడ ఉద్యమ జాతి అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి గౌడ మిత్రులు, గౌడ సంఘ నాయకులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమ్మల వెంకన్న గౌడ్, చీకర్ శ్రీనివాస్ గౌడ్, జీఎస్పీఎస్ అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ గౌడ్ శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల యాదగిరి గౌడ్, ఉప్పలయ్య గౌడ్, రావుల సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణపై సూక్ష్మ స్థాయిలో సమగ్ర ప్రణాళిక ఉండాలి...

**- కలెక్టర్ జె వెంకట మురళి**



బాపట్ల (నిజం చెపుతాం ) వరదలు వస్తే తక్షణమే నివారణ, సహాయక చర్యలకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విపత్తు నిర్వహణ, నిర్మూలన, ముందస్తు ప్రణాళిక అంశాలపై ఆర్డీవోలతో గురువారం ఆయన ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొనడం జరిగింది

# గిరిజన జర్నలిజానికి కొత్త ఊపిరి...



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 31, (నిజం చెప్తా0న్యూస్) గిరిజన జర్నలిస్టుల భవిష్యత్‌కు దిక్సూచిగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ద్వితీయ మహాసభ నిలవాలని దేసి రామ్ నాయక్ ఆకాంక్షించారు. బుధవారం మహబూబాబాద్‌లో జరిగిన టి డబ్ల్యూ జేఏ ద్వితీయ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "ఎక్కడ కలం ఉండునో, అక్కడ క్రాంతి ఉండును" అన్న సామెత అక్షర సత్యమని, అటువంటి కలం గిరిజన జర్నలిస్టుల చేతిలో ఉంటే, అది వారి ఉమ్మడి ఆశయాలకు బలాన్నిస్తుందని దేసి రామ్ నాయక్ అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి జర్నలిజం ఒక బలమైన సాధనమని ఆయన నొక్కి చెప్పారు. సమాజంలో జరుగుతున్న వాస్తవాలను వెలికి తీయడంలో జర్నలిస్టుల పాత్ర అనిర్వచనీయం. ఈ మహాసభ గిరిజన జర్నలిస్టులకు సరికొత్త స్ఫూర్తినిచ్చి, వారి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడానికి దోహదపడాలని దేసి రామ్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఏ మహబూబాబాద్ జిల్లా ద్వితీయ మహాసభ ఆహ్వాన కమిటీ కన్వీనర్ బానోతు లక్ష్మణ్ నాయక్, గూగులోత్ శ్రీనివాస్ నాయక్, చందులాల్, భూక్య నాయక్, శాంతి కుమార్, తేజావత్ శ్రీను వంటి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మద్దాలి నాగమణి



గోవిందరావుపేట ప్రతినిధి జులై 31 ( నిజం చెబుతాం)లి మంత్రి సీతక్క మరియు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న నాగమణి గురువారం రోజున తాడ్వాయి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులుదనసరి అనసూయ సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ చేతుల మీదుగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మద్దాలి నాగమణి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భముగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుంది అని, దానికి నిదర్శనం మద్దాలి నాగమణి కి ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పదవి లభించడమే ఉదాహరణ అని చెబుతూ, ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పని చేస్తే ఉన్నత పదవులు తప్పక లభిస్తాయని తెలియజేశారు. అలాగే నూతనంగా ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన మద్దాలి నాగమణి కి అభినందనలు తెలుపుతూ, అలాగే వారిని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అంకితమై, నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరించి, సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లా వ్యాప్తంగా పార్టీని అన్ని రంగాలలో పటిష్ట పరిచి మరింత విస్తరించడానికి కృషి చేయాలని కోరుచున్నానని ఈ సందర్భముగా తెలియజేశారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన మద్దాలి నాగమణి మాట్లాడుతూ ఒక క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీ అభ్యున్నతికి, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ సమావేశాలకు అందుబాటులో ఉండి, కాంగ్రెస్ పార్టీ పథకాలను నిజమైన అర్హులకు అందజేసేలా కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పని చేసి అభివృద్ధి పథంలో నడుపుతానని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నా శక్తి మేరకు పని చేస్తానని తెలియజేశారు. అదేవిదంగా నన్ను ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలి నియామకానికి కృషి చేసిన మంత్రివర్యులు దనసరి సీతక్క కి, అలాగే నన్ను అధ్యక్షురాలిగా నియమించిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి, అలాగే నా పదవి కోసం కృషి చేసిన ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి కి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ కి, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ కి, నా వెన్నంటే నిలిచి, నాకు ప్రతి విషయంలో అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు మరియు మిత్రులకు పేరు, పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ,నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్.

**- నాసా ప్రాజెక్టు పోటీల్లో జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం పొందిన శ్రీ చైతన్య విద్యార్థులకు అభినందనల వెల్లువ.**
**- శుభాకాంక్షలు తెలిపిన శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏ జీ ఎం చేతన్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 31, (నిజం చెబుతా0 న్యూస్)మహబూబాబాద్ జిల్లా పట్టణంలోని కృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను జాతీయ ఎస్సీ ,ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గురువారం అభినందించారు. ఇటీవల జరిగిన స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో రిలేటవిస్టిక్ ఆస్ట్రానమీ అనే అంశంపై పరిశోధన చేసి ప్రాజెక్టును సమర్పించిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం లభించింది.ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులు ఇంతటి చిన్న వయస్సులో అంతరిక్షానికి సంబంధించిన ప్రాజెక్టులు చేసి నాసాకు పంపడం అభినందనీయం అన్నారు. కష్టపడి చదివితే ఎంతటి గమ్యాన్ని అయినా సులువుగా చేరుకోవచ్చు అని , క్రమశిక్షణతో నేర్చుకున్న విద్యాబుద్ధులు అన్నింటినీ దేశాభివృద్ధికి ఉపయోగించాలన్నారు.శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య విద్యార్థులను ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఏ జీ ఎం చేతన్,స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి, గౌతమి తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ మదార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, డీన్ నరేష్, నాసా ఇంచార్జి కాశీ విశ్వనాథ్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం , ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ షాహనాజ్, టెన్త్ ఇంచార్జి మురళి ,ఏవో సుధాకర్, యాకయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**%-%టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**

తొర్రూరు జూలై31(నిజం చెప్పుతాం)జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పేర్కొన్నారు.ఆగస్టు 8న మహబూబాబాద్ లో జరిగే ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా మహాసభల కరపత్రాలను గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లకావత్ యాదగిరి నాయక్ తో కలిసి ఝాన్సీ రెడ్డి కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జర్నలిజం అనేది ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని అన్నారు. అందరం కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు మేలు చేయగలుగుతామని చెప్పారు. వార్తల సేకరణలో,వాటిని ప్రచురించడంలో జర్నలిస్టుల కృషి మరువలేనిది అన్నారు.గత ప్రభుత్వాలకంటే నేడు తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు.జర్నలిస్టులకు పింఛన్లు,వారి పిల్లలకు పాఠశాల ఫీజుల్లో రాయితీ, వివిధ కారణాలతో మృతి చెందిన ప్రతి జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు.దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనివిధంగా తెలంగాణలో 18 వేల మంది



అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్నారని,త్వరలోనే కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.త్వరలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రతి జర్నలిస్టుకూ ఇండ్ల స్థలాలు కేటాయించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహాసభలకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. తొర్రూరు మాజీ సర్పంచ్,గిరిజన జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ధరావత్ రాజేష్ నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, జర్నలిస్టు జలకర రాజు, గిరిజన నాయకులు బానోత్ అభిరామ్,అజ్మీర రమేష్,బానోత్ సాగర్, భానోత్ వీరన్న నాయక్, గోపి నాయక్, హపావత్ సురేందర్, జాటోత్ సంతోష్, జాటోత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఖని: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో.. తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి.

రామగుండం జూలై 31, (నిజం న్యూస్) జిల్లా కలెక్టర్ కి ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ కదారి సునీల్ ప్రత్యేక విజ్ఞప్తి.గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను విధులనుండి తొలగించడం వల్ల వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ వారి జీవితాలు చిన్నభిన్నం అవుతున్నాయని. తొలగించిన కార్మికులను సహృదయంతో వారికి ఒక అవకాశం ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి, ఏఐటియుసి పెద్దపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కాదారి సునీల్ ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.రెక్క ఆడితే కానీ డొక్కాడనిది కదు పేదరికంతో మగ్గుతూ.. ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మిక పనే జీవనాధారంగా, చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్నా కాంట్రాక్టు కార్మికులపై దయ కరుణ చూపించి వారి కుటుంబాలని వీధిన పడకుండా..వారిని దయార్ద్ర హృదయంతో విధుల్లోకి తీసుకోవాలని,జిల్లా కలెక్టర్ వారి ఉద్యోగాలు వారికి ఇచ్చి,పునర్జన్మ ప్రసాదించాలని కోరారు.కాంట్రాక్ట్ కార్మికులు విధుల్లో అశ్రద్ధ చూపకుండా పేదలు నిరుపేదలు నిత్యం వచ్చే ప్రభుత్వ ఆసుపత్రిలో..ఇలాంటి



ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, కార్మికులకు కదారి సునీల్ సూచించారు.ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు కార్మికులకు అందే విధంగా కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, జిల్లా కలెక్టర్ జీఓ ప్రకారం కార్మికులకు వేతనాలు అమలు అయ్యే విధంగా.. ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.

# విప్లవ ఉద్యమంలో నిబద్ధత కలిగిన కమ్యూనిస్ట్ కార్యకర్త కామ్రేడ్ లింగన్న...

**-కామ్రేడ్ వేములపల్లి వెంకట్రామయ్య.**

బయ్యారం:జులై.31.(నిజం చెప్పుతాం)విప్లవోద్యమంలో నిబద్ధత కలిగిన విప్లవ కమ్యూనిస్టు కార్యకర్తగా కామ్రేడ్ లింగన్న పని చేశాడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య అన్నారు.మండల కేంద్రంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన కామ్రేడ్ లింగన్న 6వ వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న తన 20వ సంవత్సరంలోనే పార్టీలో చేరి పూర్తి కాలం కార్యకర్తగా పని చేశాడని,కొద్ది రోజుల్లోనే ప్రతిఘటనా దళాల్లో చేరడని,తన క్రమశిక్షణ,దృఢదీక్షతో దళ కమాండర్ స్థాయి బాధ్యతలు నిర్వహించాడని వక్తలు కీర్తించారు.క్రమ క్రమంగా ఎదిగి రాష్ట్ర నాయకుడి అయి పార్టీలో సిద్ధాంత పరంగా తన అధ్యయనాన్ని అభివృద్ధి చేసుకున్నాడని వారు అన్నారు.రాజకీయాలలో నిలకడగా సుదీర్ఘ కాలం ప్రయాణించి క్రమ శిక్షణకి మారు పేరుగా మారాడన్నారు.పార్టీ విధానాలను ఉక్కు క్రమశిక్షణ గల సైనికుని వలె అమలు చేశాడని,ఆదివాసీల సమస్యలపై ముఖ్యంగా పోడు భూములు గిరిజన ప్రజలకే దక్కాలని పోరాడుతూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అడవి చట్టాలకు వ్యతిరేకంగా పోడు రైతులను ఏకం చేసి వాటి రక్షణ కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి అహర్నిశలు కృషి చేశాడని,అందుకే కామ్రేడ్ లింగన్న భూమిలో విత్తనంలా ప్రజల గుండెల్లో హత్తుకుపోయాడని వారు తెలిపారు.రోళ్లగడ్డ లోని పందగట్టుల్లో పోలీసులు లింగన్న దళంపై కాల్పులు చేయగా లింగన్న కాలికి తూటా తగిలి తప్పించుకోలేకపోయాడని, క్షతగాత్రుడయిన లింగన్న ను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అని బూటకపు



మాటలు చెప్పారని వారు విమర్శించారు.అధికార మార్పిడి జరిగి 70 సం.లు గడిచినా ప్రజల కనీస అవసరాలు తీర్చలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో పాలకవర్గాలు ఉన్నాయని,నేటి బీజేపీ ప్రభుత్వం విదేశీ పెట్టుబడిదారులకు, భూస్వాములకి,కోటీశ్వరులకి ఊడిగం చేస్తుందని వారు దుయ్యబట్టారు.ప్రజల హక్కులను కాలరాస్తున్న క్రమంలో,ప్రశ్నించిన వారిని నిర్బంధిస్తు,ప్రజల ప్రాథమిక హక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని, వాటికి వ్యతిరేకంగా పోరాడడమే ప్రతిఘటనా పోరాట యోధుడు కా.లింగన్న కి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ సంతాప సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కా.జెవి చలపతిరావు, కా.కే.గోవర్ధన్,కా.గౌని ఐలయ్య లు ప్రసంగించారు.వర్ధంతి కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల వెంకన్న,మోకాళ్ళ మురళీ కృష్ణ,బండారి ఐలయ్య,నందగిరి వెంకటేశ్వర్లు,జడ సత్యనారాయణ,ఊకే పద్మక్క,పుల్లన్న,నర్సు,లింగ్యా,శ్రీశైలం,గుజ్జు దేవేందర్,శివ్వారపు శ్రీధర్,కుడుం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్ల పరీక్షల్లో తప్పులు, ప్రభుత్వంపై బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న విరుచుకుపాటు.

ఏటూరునాగారం(ములుగు)జులై31 నిజం చెప్పుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:శిక్షణకు భిన్నమైన ప్రశ్నాపత్రం అభ్యర్థుల భవిష్యత్తు పందెంలోప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా బయటపడింది" %-% బిఆర్ఎస్ నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్నభూ సమస్యల పరిష్కారాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం, లైసెన్స్ సర్వేయర్ల పరీక్షల విషయంలో మాత్రంఘోరంగావిఫలమైందని బిఆర్ఎస్ నాయకుడు భూక్య జంపన్న తీవ్ర విమర్శలు గుప్పించారు.భూభారతి సదస్సు తరువాత మే 26 నుండి జూలై 26 వరకు పదివేల మందికి శిక్షణ ఇచ్చి, జూలై 27–29 మధ్య థియరీ, ప్లాటింగ్, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించినా"తొ"% ఫైనల్ ప్లాటింగ్ పేపర్లో శిక్షణలో లేని ప్రశ్నలు, ప్రింటింగ్ పొరపాట్లు, నంబర్ల తేడాలు చోటు చేసుకోవడం అభ్యర్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేసిందని భూక్య జంపన్న ఆగ్రహం వ్యక్తం చేశారు."ప్రభుత్వం ఇంత పెద్ద పరీక్ష నిర్వహించేందుకు సిద్ధంగా లేకపోయినా, అభ్యర్థులపై ప్రయోగం చేసినట్టుగా ఉంది" అని భూక్య జంపన్న మండిపడ్డారు. మరోశ్-ఇంగ్లీష్ నంబర్ల తేడాలు, ఆఫ్లైన్ స్కేల్ మించిపోయిన డేటా, టిప్పన్ చార్టా లోపాలు %-% ఇవన్నీ పరీక్ష పేపర్లో ఉండడం ప్రభుత్వ నిర్వాహక వైఫల్యానికి నిదర్శనమనివ్యాఖ్యానించారుఅభ్యర్థులు మంత్రి పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి మరియు సీసీఎల్ఏ అధికారులను కలసి, తప్పు ప్రశ్నలకు మార్కులు కలపడం లేదా పరీక్షను మరోసారి నిర్వహించాలని డిమాండ్ చేశారు.ములుగు, వరంగల్ హనుమకొండ, ఆదిలాబాద్ జిల్లాల అభ్యర్థులు ఇప్పటికే లిఖిత పూర్వక వినతిపత్రాలు సమర్పించగా, ఈ వ్యవహారం రాజకీయ రంగు పులుముకునే అవకాశం కనిపిస్తోంది. బిఆర్ఎస్ నేతలు ఈ అంశాన్ని అసెంబ్లీలోనూ లేవనెత్తే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# నవంబర్ నాటికి టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం జులై 31, (నిజం న్యూస్) బసంత్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్నవంబర్ నాటికి టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాలకుర్తి మండలం బసంత్ నగర్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పి. హెచ్.సి లో ఉన్న వార్డులు,ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉన్న వల్న రేటుల్ (టీబీ వ్యాధి సోకే అవకాశం ఉన్న) జనాభా ను గుర్తించి నవంబర్ లోపు వారి స్క్రీనింగ్,వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఎన్.సి.డి సర్వే ద్వారా..గుర్తించిన మధుమేహం,బీపీ వ్యాధిగ్రస్తులు మందులు సరిగ్గా వాడుతున్నారో లేదో రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు.ల్యాబ్ లో పరీక్ష ఫలితాలు సకాలంలో అందించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం పెద్దపల్లి శాంతి నగర్ లని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా



సందర్శించి మధ్యాహ్న భోజనం వండే కిచెన్ ఏరియా,తరగతి గదులను పరిశీలించారు. పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదల రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్య అధికారులు డాక్టర్ సరళి,డాక్టర్ లక్ష్మీ భవానీ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశాలు.

ఏటూరునాగారం(ములుగు) జులై31 నిజం చెప్పుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: 2025–2026 సంవత్సరానికి గాను ములుగుజిల్లాలోని యస్.సి బాలబాలికల నుండి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగ%శీ%పేట లో 1వ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి అని జిల్లా అధికారి బి. లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక అయ్యే విద్యార్థుల సంఖ్య (01). ధరఖాస్తులు సంబంధిత షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము, ములుగులో తేది: 01.08.2025 నుండి (పని వేళలయందు ఉ.10.30 నుండి సా.5.00 గం.ల వరకు) పొందగలరు. పూర్తి చేసిన దరఖాస్తులు చివరి తేది: 08.08.2025 సాయంత్రం 05.00 గం. ల వరకు సంబంధిత జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి గారి కార్యాలయములో సమర్పించ వలెను. మరియు 11.08.2025 లాటరి ద్రా ఉంటుందని ఒక ప్రకటనలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి తెలిపినారు. దరఖాస్తు చేసుకొనుటకు కావల్సిన ధృవీకరణ పత్రాలు :

1.విద్యార్థిని/విద్యార్థులు తేది:31.06.2018 నుండి



31.05.2019 సంవత్సరముల మధ్య జన్మించియుండవలెను. (పుట్టిన తేది ధ్రువీకరణ పత్రము మున్సిపల్కార్పోరేషన్ లేదా తహసిల్దార్ (మీ సేవా) ద్వారా పొందినవి జతపరచాలి)

2. కుల ధృవీకరణ పత్రము (మీ సేవా నుండి తీసుకున్నది మాత్రమే) విద్యార్థిని / విద్యార్థుల.

3. ఆదాయ ధృవీకరణ పత్రము (మీ సేవా మండి తీసుకున్నది మాత్రమే). తల్లిదండ్రులది. (ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి 1,50,000/- రూ' లు, పట్టణ ప్రాంతం వారికి 2,00,000/- రూ" లు మించకుండా ఉండవలెను.)

4. నివాస ధృవీకరణ పత్రము (మీ సేవా నుండి తీసుకున్నది మాత్రమే). విద్యార్థిని / విద్యార్థులది

5. రేషన్ కార్డు.

6. ఆధార్ కార్డ్ (విద్యార్థిని / విద్యార్థులు %ద% తల్లిదండ్రులు)

7. ప్రస్తుత పాస్ పోర్ట్ ఫోటో. (దరఖాస్తులు పై అంటించాలి) విద్యార్థిని / విద్యార్థులది

8.తలితండ్రులమొబైలనెంబర్లు

# కొత్తగూడలో నూతన రేషన్ కార్డుల పంపిణీ - మంత్రి సీతక్క పర్యటన"

కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 31(నిజం న్యూస్) కొత్తగూడ మండల కేంద్రంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రేపు ఉదయం 11:30 గంటలకు రైతు వేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారి చేతుల మీదుగా జరగనుంది. గత పదేళ్లలో అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేయని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించిన సీతక్క, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల ఆకలి తీర్చే సంకల్పంతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిందన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి రేషన్ కార్డులు అందజేసేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం ప్రస్తుతం వాటిని పంపిణీ చేస్తోంది. కార్యక్రమంలో భాగంగా ఉదయం 12:10 గంటలకు రైతు వేదిక వద్ద మొక్కలు నాటే కార్యక్రమం, మధ్యాహ్నం 12:30 గంటలకు మొండ్రాయిగూడెంలో అంగన్వాడీ భవన ప్రారంభోత్సవం, మధ్యాహ్నం 1:30కు ఓటాయి క్రాస్ రోడ్డులో



నూతన బ్రిడ్జి ప్రారంభం, మధ్యాహ్నం 2:10కు ఓటాయిలో ఐటీడీఏ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డుకు శంకుస్థాపన జరగనుంది. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, బూత్ కమిటీలు, మహిళా, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, మీడియా ప్రతినిధులు పాల్గొనాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్జ సారయ్య పిలుపునిచ్చారు.

# పస్రా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ఏటూరునాగారం(ములుగు) జులై31 నిజం చెప్పుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి మలేరియా, డెంగ్యూ రక్తపరీక్షలను నిర్వహించి మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పసర వైద్యాధికారిణి డాక్టర్ సుహాసాన ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ల్యాబ్ టెక్నీషియనుతో రూమును మలేరియా, డెంగ్యూ ఆర్థిటి పరీక్షలకు సరిపడా టెస్టు పరికరాలు , ల్యాబ్ రియేజెంట్ ఉన్నాయా అడిగి తెలుసుకుని లేనియెడలసమకూర్చుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్కు తెలిపారు.అనంతరం మందుల నిల్వల గదిని చూసి వర్షాకాలానికి సరిపడే మందులు అందుబాటులో ఉంచుకోవాలని వాటితో పాటు అత్యవసర మందులైన, పాముకాటు కుక్క కాటు వ్యాక్సిన్ లను నిల్వ ఉంచుకోవాలని ఫార్మసిస్టుకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పస్ర వైద్యాధికారిణి డాక్టర్ సుహాన, ఫార్మసిస్ట్ శారద, స్టాఫ్ నర్సులు సంధ్య, రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు.

**- జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించిన. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)జులై31 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో లో చదువుతున్న పదవ తరగతి, క్లాసు రూమ్ లను పరిశీలించి విద్యార్థినిలతో తెలుగు, ఇంగ్లీష్ , హింది సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, తెలుగు, ఇంగ్లీష్ పై పట్టు ఉండాలని, విద్యార్థుల తో తెలుగు చదివించారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు



పలు సూచనలు చేశారువిద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన, డిజిటల్ క్లాసు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. 3 వ తరగతి విద్యార్థిని డిజిటల్ స్క్రీన్ లో ఇంగ్లీష్ పదాలను చదువుతుండగా కలెక్టర్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల హస్తక్షేపంతో పరిష్కారానికి నడుంకట్టిన పాత 21వ వార్డ్ సమస్య

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 31(నిజం న్యూస్) నర్సంపేట పట్టణంలోని పాత 21వ వార్డ్, చింతల నరేందర్ గారి ఇంటి సమీపంలో మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను కొంతకాలం క్రితం తీసి వదిలేయడం వల్ల అక్కడి డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైంది. ఈ ప్రాంతం ద్వారా ప్రతిరోజూ విద్యార్థులు తిరిగే రహదారి ప్రమాదకరంగా మారింది.ఈ సమస్యను గమనించిన బీజేపీ నాయకులు జూలూరి మనీష్ గౌడ్ గారు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్ గారితో కలిసి ఈరోజు మున్సిపాలిటీ కమిషనర్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు.కమీషనర్ గారు వెంటనే స్పందించి మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్ గారితో కలిసి సమస్య స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. బీజేపీ నేతల చర్య పట్ల స్థానికులు కృతజ్ఞతలు



# నోటీసులు లేకుండా తొలగించడం అన్యాయం

**- చిరు వ్యాపారులకు ప్రత్యామ్నయం చూపాలి**
**- మున్సిపల్ అధికారుల చర్యలతో రోడ్డున పడుతున్న కుటుంబాలు**
**- పై అధికారుల యంత్రాంగం చొరవ చూపాలి**
**- ఎం సిపిఐ %ఔ%యు%ఐ% నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 31(నిజం న్యూస్)నర్సంపేటలో చిరు వ్యాపారులు రోడ్లకు ఇరువైపులా తమ జీవనాధారం కోసం ఏర్పాటు చేసుకున్న దుకాణ సముదాయాలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నర్సంపేట మున్సిపల్ అధికారులు తొలగించడం అన్యాయమని ,వారికి వెంటనే ప్రత్యామ్నాయం చూపాలని ఎంసిపిఐ %ఔ%యు%ఐ% నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు . ఈ మేరకు ఈరోజు నర్సంపేటలో ఆయన మాట్లాడుతూ చాలా ఏళ్లుగా చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను చేసుకుంటున్నారని , ఇప్పుడు మున్సిపల్ అధికారులు వారి దుకాణ సముదాయాలు తొలగించి, వారి దుకాణ సామాగ్రిని మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని , వెంటనే ఎవరి సామాగ్రిని వారికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు .ఇదంతా అధికార పార్టీ నాయకులకు కనుసన్నల్లోనే జరుగుతుందన్నారు .మున్సిపల్ అధికారుల తీరుతో వందలాది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు .ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి వారికి తక్షణ ప్రత్యామ్నయం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు .

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**జిల్లా పౌర సంబంధాల అధికారి, పి.రాజేంద్రప్రసాద్**

మహబూబాబాద్,జులై, 31,టౌన్ రిపోర్టర్ (నిజాం న్యూస్)ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లాలని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ అన్నారు,గురువారం కలెక్టరేట్ డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, టీం లీడర్లు కొమీరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, లతో కలిసి డిపిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లే గురుత్వరబాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందని ఆయన అన్నారు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి,500 కే గ్యాస్ పంపిణీ, సన్న బియ్యం,రేషన్ కార్డుల, పంపిణీ, ఇందిరా జల గిరి వికాసం, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, మహిళలకు పెట్రోల్ పంపులు నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, తదితర 6 గ్యారంటీల పథకాలు ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని ఆయన అన్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తద్వారా ఎంతో



మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు, వినూత్న రీతుల్లో పాటలు, పల్లె సుద్దులు, వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, ఆయన అన్నారు, జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యక్రమాలలో సాంస్కృతిక సారథులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు,ఈ సమావేశంలో కె.రాము, సాంస్కృతిక సారథి సభ్యులు బండ వెంకన్న,ఐలేష్ కుమార్, భరత్, దర్శనం యుగంధర్, సురేష్, డప్పు శ్రీను, నరేష్, ప్రవీణ్, గౌరారపు యుగేందర్, బక్కీ యాది, కందుకూరి అనిల్, పరమేష్, పాష, కవిత,రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, సింధుజ, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు వ్యక్తులు చలామణి చేస్తున్న ఓసి క్లబ్ ను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి

**- ప్రైవేట్ వ్యక్తులు చలామణి చేస్తున్న ఓసి క్లబ్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ప్రజల బహుళ ప్రయోజనాల కోసం వినియోగించాలి**
**- సిపిఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం**
**- దీక్షలను ప్రారంభించి దీక్షలో కూర్చున్న సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి**




మహబూబాబాద్,జులై,31,టౌన్ రిపోర్టర్(నిజ న్యూస్) నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నడిబొడ్డున సుమారు రెండు ఎకరాల 50 కోట్లు రూపాయలు విలువచేసే ఓసి క్లబ్ పేరా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో చలామణి అవుతున్న ప్రభుత్వ క్లబ్ తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కోరుతూ నేడు ఓసి క్లబ్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను నిర్వహించడం జరిగింది ఈ దీక్షలను సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి ప్రారంభించి దీక్షలో కూర్చుని, అనంతరం బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం ఓసి క్లబ్ ను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ క్లబ్ అని ఆధారాలతో నిరూపించి మున్సిపాలిటీ మరియు ప్రజాక్షేత్రంలో ఉద్యమిస్తున్నామన్నారు చలో కలెక్టరేట్ నిర్వహించి జిల్లా కలెక్టర్ గారికి కూడా ఈ సమస్యను తెలిపారు ఎమ్మెల్యే ఎంపీ దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకపోయామన్నారు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కబ్జాకు గురికాకుండా తక్షణమే ప్రభుత్వం సాది స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు క్లబ్ ను స్వాధీనం చేసుకొని ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగించాలి అన్నారు కార్మికుల ఉపాధి కోసం వెండింగ్ జోన్ మరియు దాశరధి కళాక్షేత్రం గాని ఎడ్యుకేషనల్ హబ్ కానీ స్కిల్ డెవలప్ సెంటర్ ఇండోర్ స్టేడియం ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ సాధించడం చేసుకొని వినియోగించాలని డిమాండ్ చేశారు క్లబ్ ను ప్రభుత్వం మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోకపోతే దశలవారీగా ఆందోళన నిర్వహిస్తున్నట్టు ముఖ్యంగా ఆగస్టు 4న కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రావణ్ మేక వీరన్న ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి తోట రాజకుమారి మంద శంకర్ ఎర్రోజు పద్మ భీమరాజు వెంకన్న కూరాకుల పాల్ గార రవిచంద్రబోస్ మేక వెంకటేష్ ఎండి షంషీర్ ఎండి అలీమా బిచ్చా నాయక్ వెతుకు కుమార్ వంగూరి నాగేంద్రబాబు పేరం ప్రసాదు తాజా మియా రమా గుండో జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.ం

# చిరు వ్యాపారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

**- మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో అనేక పథకాలను ప్రవేశపెడుతున్న ప్రజ ప్రభుత్వం: శాసనసభ్యుడు డాక్టర్ మురళి నాయక్**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్ జులై,31(నిజం చెప్తాం న్యూస్) మహబూబాబాద్ పట్టణంలో గురువారం నాడు తొర్రూర్ బస్టాండ్ ప్రాంగణంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మ) ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ జరిగిందిముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ మన ప్రభుత్వం మహిళలను ప్రాధాన్యంగా తీసుకొని కోటీశ్వరులుగా చేయాలని ప్రాతిపాదికన ముందుకు సాగుతుంది గత ప్రభుత్వ మహిళలను కూరలో కరివేపాకు లాగా పారేసింది వంటగదికె పరిమితం చేసింది ప్రజా ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తుంది అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుంది ఈరోజు ఏ బ్యాంకుకు వెళ్లిన మహిళలే లావాదేవీలు జరుపుతున్నారు ఏ బస్సు చూసిన మహిళలు సుభిక్షంగా ప్రయాణం సాగిస్తున్నారు మహిళలు వ్యాపారాలు చేస్తూ కోటీశ్వరులుగా ఎదగాలని ప్రభుత్వం అన్ని విధాలుగా వడ్డీ లేని రుణాలను తక్కువ వడ్డీ రుణాలను అందిస్తుంది ఈ విధంగా




మహిళలు బయటకు వచ్చి ఆత్మ గౌరవంతో మాట్లాడుతుంటే ఎంతో సంతోషంగా అనిపిస్తుంది రాబోయే రోజులలో ఇటువంటి అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తూ కొన్ని కలర్ జోన్లుగా ఏర్పాటు చేసి వ్యాపారులకు ఉపాధి కల్పిస్తుంది ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 36 వార్డులలో ఉన్న చెత్తను గడ్డిని ఇతర వ్యర్థాలను క్రమంగా తొలగిస్తామని చెప్పారు అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త వేరుచేసి మాకు అందించాలని కోరారు కార్యక్రమంలో మునిసిపాలిటీ సిబ్బంది ప్రజలు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒండ్రు మట్టి, మొరం, చెరువులలో నుండి అక్రమగా నీటిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాంహో

**- ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణమోహన్‌హో**

జడ్చర్ల జులై 31, (నిజం చెపుతాం)జడ్చర్ల మండలంలోని శిఖర్గాన్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల పెద్దాయకుంట తాండ చెరువులో అక్రమంగా అనుమతులు లేకుండా మొరం రవాణా చేస్తున్న విషయమై గతంలో జడ్చర్ల మండల తాసిల్దార్ నర్సింగరావు, ఇరిగేషన్ ఏ డబ్ల్యు ఏ నరేష్ కుమార్ , డి ఈ శ్రీనివాస్ గౌడ్ లకు సమాచారం ఇచ్చిన అక్రమ రవాణా చేసిన వ్యక్తిహో, వాహనాల పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గురువారం రోజు జిల్లా ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్





ఇంజనీర్ కృష్ణమోహన్ ను కలిసి చెరువులలో నుండి ఎవరైనా మొరం, ఒండ్రు మట్టి , అక్రమంగా నీటిని ఇతర ప్రాంతాలకు తరలించవచ్చా అని వివరణ కోరగా ఆయన దానికి సమాధానంగా అలా ఒండ్రు మట్టి , మొరం, చెరువులలో నుండి నీటిని అనుమతులు లేకుండా వాడుకోవడం చట్ట విరుద్ధమని ఒకవేళ అలాంటి ఘటనలకు పాల్పడితే ఇంతటి వారైనా ఆ వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామనిహోఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణమోహన్ మీడియాకు వెల్లడించారు.

# అర్హులైన అందరికీ రేషన్ కార్డులు

**- గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు..**
**- ఎమ్మెల్యే కోరం కనకయ్య.**

బయ్యారం:జులై. 31.(నిజం చెపుతాం)గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.గురువారం బయ్యారం మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్లో మండల తాహశీల్దార్ నాగరాజు అధ్యక్షతన జరిగిన రేషన్ కార్డుల పంపిన కార్యక్రమంలో 29 పంచాయతీలలో గల 26 రేషన్ షాపుల పరిధిలో అర్హులైన 647 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల అవసరాలను విస్మరించిందని రేషన్ కార్డు లేక అనేకమంది పేద ప్రజలు రేషన్ పొందలేదని,కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి మొదటి క్యాబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలోని అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇచ్చి వారిని ఆదుకోవాలని తెలిపారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరి తెచ్చుకున్నారని,ప్రభుత్వానికి అండగా మహిళలు నిలవాలన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదకు ఇండ్లు వస్తాయని, ఇండ్లు రాలేదని ఎవరు అధైర్య పడవద్దని, ప్రభుత్వం



మరో మూడు సంవత్సరాల కాలంలో అందరికీ ఇండ్లు ఇచ్చి తీరుతామని తెలిపారు.అనంతరం మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద అర్హులైన వారికి చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మూల మధూకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి,సూరం సుధాకర్ రెడ్డి,జులకంటి సీతారాం రెడ్డి,వేల్పుల శ్రీనివాస్,రాసమళ్ళ నాగేశ్వరరావు,బీజ్జా వెంకటేశ్వర్లు,సనప సోమేష్,ఆర్ఐలు ఉపేందర్,సందీప్,జూనియర్ అసిస్టెంట్ వెంకన్న,లక్ష్మి నారాయణ,రికార్డ్ అసిస్టెంట్, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.